కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల



సన్నాలు వేయండి...బోనస్ పొందండి

డి సీ వో రామకృష్ణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ సూచించిన వరి సన్న రకాలను వేసి రైతులు ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని డి సీ వో రామకృష్ణ సూచించారు. మండల కేంద్రములో విత్తన మేళా ప్రారంభం కార్యక్రమానికి మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ విత్తన మేళాలో ప్రభుత్వం బోనస్ అందిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, ఆర్ ఎన్ ఆర్15048, హెచ్ ఎం టి సోనా, జై శ్రీరామ్, వరంగల్ 44, బి పి టి 5204 ప్రభుత్వం సూచించే వరి సన్న రకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములోస్థానిక సర్పంచ్ రాజు, మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్, ఏ ఎం సీ వైస్ చైర్మన్ ప్రసాద్, ఏ ఈ వో లు, రైతులు పాల్గొన్నారు

సన్న రకాల వడ్లు సాగు చేయండి



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంవిత్తన మేళా ను ప్రారంభించిన మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున వరి ధాన్యం, మొక్కజొన్న దిగుబడి వచ్చిందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రికార్డు స్థాయిలో ధాన్యం, మక్కల కొనుగోళ్లు చేపట్టారని తెలిపారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన చెల్లింపులను నాలుగు నుంచి ఐదు రోజులలోపే రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రానున్న వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల విత్తనాలనే రైతులు సాగు చేయాలని ఆయన కోరారు. మార్కెట్ అవసరాలు, రైతులకు లభించే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సన్న రకాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల తొలగింపు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో ఐకేపీ సెంటర్‌తో పాటు గ్రౌండ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చినట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిన సీసీ రోడ్లు, సంఘ భవనాల నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, గతంలో రైతులు పెద్ద ఎత్తున యూరియాను నిల్వ చేసుకునే పరిస్థితులు ఉండేవని, అయితే ప్రస్తుతం కొత్తగా తీసుకువచ్చిన యాప్ ద్వారా ఎరువుల పంపిణీ, వినియోగంపై పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధిక మొత్తంలో యూరియా వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. మార్కెట్లో దొడ్డు రకాల ధాన్యానికి డిమాండ్ తగ్గిందని, సన్న వడ్ల సాగు రైతులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏడు రకాల విత్తనాలనే సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి కరుణ , మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ ఛైర్మన్ పురపాటి రాజిరెడ్డి, స్థానిక సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లె గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, మాజీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.



బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి



సఖి కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లా సంక్షేమ శాఖ అధికారులు బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సఖి కేంద్రం, పోషకాహార లోపం, హెల్ప్ లైన్ నెంబర్లు వినియోగించుకోవడం, సంక్షేమ శాఖ, తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 1098, 181 హెల్ప్ లైన్ సేవలు మహిళలు, బాలికలు వినియోగించు కోవాలని సూచించారు. సఖి కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో పోషకాహార లోపం ఉన్న బాల, బాలికలను గుర్తించాలని, వారికి ప్రత్యేక వైద్య సేవలు, పోషకాహారం పకడ్బందీగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలతో కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యాలయాల్లో విద్యార్థులు డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని సూచించారు. బాలల సంరక్షణ కేసులపై సుదీర్ఘ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల అవకతకాలపై టోల్ ఫ్రీ కి ఫిర్యాదు చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంభీరావుపేట మండల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై వస్తున్న ఆరోపణలపై ఎంపీడీవో స్పందించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లేదా నిర్మాణం కొరకు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసిన పక్షంలో టోల్ ఫ్రీ 18005995991 నెంబరకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయములో ఎవరైనా మీ దగ్గర ఖర్చుల కొరకు డబ్బులు అడిగిన చో మీరు లికిత పూర్వకంగా మరియు మోకికంగా బాధితులు, ప్రజలు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు.



అక్రమ బాంకెట్ హాల్‌పై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్‌కు కాలనీవాసుల వినతి

గోదావరిఖని, ప్రభాత వార్త:

గోదావరిఖని అడ్డగుంటపల్లి ప్రాంతంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ బాంకెట్ హాల్‌పై పూర్తి స్థాయి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అందజేసిన వినతిపత్రంలో స్థానికులు పలు ఆరోపణలు చేశారు. అడ్డగుంటపల్లిలోని ఎస్.ఎస్. బాంకెట్ హాల్ పేరుతో నిర్వహిస్తున్న ఫంక్షన్ హాల్‌కు మున్సిపల్ అనుమతులు లేవని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు కూడా పాటించడం లేదని పేర్కొన్నారు. ఇంటి నంబర్‌తోనే వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఫంక్షన్ హాల్‌కు వచ్చే వాహనాలను రహదారులపైనే పార్కింగ్ చేయడం వల్ల స్థానిక





ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వివరించారు. బాంకెట్ హాల్ నిర్వహణకు అవసరమైన 40 అడుగుల రహదారి సౌకర్యం లేకపోవడంతో పాటు, ఇరుకైన సందుల మధ్య ఈ హాల్‌ను నిర్వహించడం భద్రతాపరంగా ప్రమాదకరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు సైతం లోపలికి చేరుకోలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా బాంకెట్ హాల్ ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం పొందుతున్నప్పటికీ సంబంధిత పన్నుల చెల్లింపుల విషయంలో కూడా అనుమానాలు ఉన్నాయని స్థానికులు ఆరోపించారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు వాటిల్లే అవకాశాలు ఉన్నందున సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఈ అంశంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రం ప్రతులను జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, కరీంనగర్ ఐటీ విభాగ అధికారులకు కూడా పంపినట్లు తెలిపారు. అడ్డగుంటపల్లి 58వ డివిజన్‌కు చెందిన పలువురు నివాసితుల తరఫున ఆర్. శ్రీనివాస్ వినతిపత్రంపై సంతకం చేసి సమర్పించారు. దీనిపై హాల్ నిర్వాహకులను వివరణ కోరగా తమపై కొంతమంది కావాలనే ఆరోపణలు చేసి ,ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

నిబంధనలు పాటించని ఓపెన్ ప్లాట్ల యజమానులపై కఠిన చర్యలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని ఖాళీ స్థలాల యజమానులు తమ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా పట్టణంలోని పలు ఓపెన్ ప్లాట్లు జలమయం కావడం, డ్రెయిన్లు బ్లాక్ అయి మురుగునీరు రోడ్డుపైకి చేరిన నేపథ్యంలో ఆయన తక్షణ చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం ఆయన పట్టణంలోని 11వ, 18వ మరియు 30వ వార్డులలో దాదాపు రెండు గంటల పాటు విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా గుర్తించి, మున్సిపల్ సిబ్బంది సహకారంతో అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్





మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్ల యజమానులు తమ స్థలాలను క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేనిచో మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం నోటీసులు జారీ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు డ్రెయిన్లలో చెత్తాచెదారం వేయడం వల్లనే నీరు బ్లాక్ అయి ఇళ్లలోకి ప్రవేశిస్తుందని, ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించి కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు వేయడం ఆపాలని కోరారు. రాబోయే వర్షాకాల దృష్ట్యా దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కౌన్సిలర్లు మక్సూద బేగం, హీనా ఆదిల్ ఖాన్, నాయకులు శంషీర్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు ఆఫీసర్లు సాగర్, వసీం, చరణ్, సమీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజు, జవాన్లు వేణు, అనిల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఎల్పీజీ వినియోగదారులు జూన్ 30లోగా ఈకేవైసీ పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న ఎల్పీజీ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ / ఈకేవైసీ ప్రక్రియను జూన్ 30లోగా పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (వీవ్ము) ప్రతినిధులు, ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి ఎల్పీజీ ఈకేవైసీ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్పీజీ వినియోగదారులను గుర్తించి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, గ్రామ సభలు, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా విస్తృత



అవగాహన కల్పించి ఈకేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశించారు. దీపం, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, డీబీటీఎల్, మహాలక్ష్మి పథకం, ఇతర సబ్సిడీ పథకాల లబ్ధిదారులు ఆధార్ సీడింగ్, ఈకేవైసీ, బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఎల్పీజీ కనెక్షన్ హోల్డర్ మరణించిన సందర్భాల్లో అర్హులైన వారసుల పేరుపై కనెక్షన్ బదిలీ ప్రక్రియను పూర్తి చేసి, అనంతరం ఈకేవైసీ, బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. ఇంకా బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ / ఈకేవైసీ పూర్తి చేయని ఎల్పీజీ వినియోగదారులు తమ సంబంధిత గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించి జూన్ 30లోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. తద్వారా ఎల్పీజీ సేవలు, సబ్సిడీ ప్రయోజనాల కొనసాగింపులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే. శ్రీనాథ్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు, పెద్దపల్లి జిల్లాలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న చిత్రపటం బహుకరణ

ఓదెల,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులు 10 కోట్లు ఆలయ నిధులు 5 కోట్లు మంజూరుకు కృషిచేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను శివ పల్లి తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీ మల్లికార్జున స్వామి చిత్రపటాని అందజేసిన ఓదెల యువత ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్ ఓదెల యువత రాచర్ల రాకేష్ మోటపోతుల అనిల్ మీనుగ సంతోష్ ఆసంశెట్టి కృష్ణ నాగపురి రాఖి మోటపోతుల వెంకటేష్ మంద రణధీర్ పచ్చిమట్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు

కనగర్తిలో ఘనంగా గంగాదేవికి బోనాలు



ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో మంగళవారం గంగాదేవి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కనగర్తి,ఓదెల గ్రామాల మధ్య ప్రతిష్ఠించిన గంగాదేవి విగ్రహం వద్ద వారం రోజులుగా ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి నైవేద్యాలు అర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంగాదేవిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని వర్షాలు మంచిగా పడి పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు గ్రామంలో భక్తి పారవశ్య వాతావరణం నెలకొంది.

సీఎంఆర్ బియ్యం మాయం.. పోలీసుల వలలో నిందితులు..



్ట్సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వానికి అందించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించి కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన ఇద్దరు రైస్‌మిల్లర్లను సుల్తానాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు విచారణలో రాష్ట్రవ్యాప్తంగా రూ.158 కోట్ల మేర జరిగిన భారీ స్కామ్ వెలుగులోకి రావడం సంచలనంగా మారింది.డీసీపీ భూక్య రామ్‌రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన బండారి మారుతి, సౌఖ్యం అంజయ్యలు కలిసి సీఎంఆర్ ధాన్యం ఒప్పందాల కింద ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యాన్ని పూర్తిగా సరఫరా చేయకుండా అక్రమంగా విక్రయించారు. సుమారు రూ.7 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం కలిగించినట్లు గుర్తించారు.నిల్వల తనిఖీల్లో భారీగా ధాన్యం కొరత బయటపడటంతో అధికారులు విచారణ చేపట్టగా అక్రమాలు వెలుగుచూశాయి. అంతేకాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని సీతారామ ఆగ్రో ఇండస్ట్రీస్, మహాశక్తి ఇండస్ట్రీస్, సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్‌ల ద్వారా కూడా ఇదే తరహా మోసాలు జరిగినట్లు తేలింది. మొత్తం రూ.158 కోట్ల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైనట్లు అధికారులు నిర్ధారించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టగా, కరీంనగర్ కట్టరాంపూర్‌లో వారిని పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.ఈ సమావేశంలో ఏసీపీ కృష్ణ, సీఐ రంజిత్‌రావు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై ఎంపిఓ పరిశీల న

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో మంగళవారం రోజున గాండ్ల చంద్రయ్య అనే వ్యక్తి తన ఇంటి ప్రహరి గోడ నిర్మాణం తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించిన విధంగా కాకుండా రోడ్డు ,స్టేట్ బ్యాకు, మెట్లు తన సొంత నిర్ణయంతో రోడ్డుకు ఆనుకొని నిర్మించాడని ఇట్టి విషయంపై పంచాయతీ కార్యదర్శిని ఎంపీ ఓ శేషయ్య సూరి వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి పాలకవర్గ సభ్యులతో సహా గతంలో నోటీసులు అందించిన వారిని ధిక్కరించారని తెలిపారు.ఇట్టి నిర్మాణాన్ని నేడు ఎంపీ ఓ శేషయ్య సూరి పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలియజేశారు.గ్రామ సర్పంచ్ నల్ల నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ కత్తెర్ల రాజమల్లు,వార్డు సభ్యులు కవిత,సంతోష్ విమల రాజారాం రెడ్డి సాయి కిషోర్ రవీందర్ గట్టయ్య కుమార్ గ్రామస్తులు ఉన్నారు.

కూలిన ఆయిల్ మిల్లు ప్రహరీ గోడ



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం సబితం గ్రామపంచాయతీ పరిధిలో ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీ పరమేశ్వర ఆయిల్ మిల్లుకు చెందిన ప్రహరీ గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో నష్టం వాటిల్లింది. గోడకు సంబంధించిన భారీ శిథిలాలు పక్కనే ఉన్న 2 విద్యుత్ స్తంభాలపై పడటంతో అవి పూర్తిగా విరిగిపోయాయి. అదేవిధంగా ప్రహరీ గోడ పక్కనే ఉన్న ఒక వ్యవసాయ బావిలోకి ఇటుకలు, కాంక్రీటు శిథిలాలు భారీగా పడటంతో ఆ బావి పూర్తిగా పూడిపోయింది. దీంతో ఆ బావిపైనే ఆధారపడి పంటలు సాగు చేసుకుంటున్న స్థానిక రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయిల్ మిల్లు ప్రహరీ గోడ నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, మిల్లు యజమాని యొక్క పూర్తి నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని స్థానిక ప్రజలు, రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మరోవైపు విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా ఆయిల్ మిల్లు యజమాని కనీసం సంఘటన స్థలానికి రాకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించాలని బాధితులు వేడుకుంటున్నారు. వ్యవసాయ బావిలో పడిన గోడ శిథిలాలను తక్షణమే తొలగించాలని, విరిగిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన రైతులకు ఆయిల్ మిల్లు యాజమాన్యం నుండి తగిన నష్టపరిహారం అందేలా చూడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

భారీ వర్షానికి ఇళ్లల్లోకి చేరిన వరద నీరు





"పెద్దపల్లి, ప్రభాతవార్త:

జననివాసాల మధ్య ఏర్పాటు చేసిన స్క్రాప్ దంపుల కారణంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 3వ వార్డులో ఓ ఇంట్లోకి భారీగా వరద నీరు చేరింది. సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఒక ఇంట్లోకి వరద నీరు చేరి కిరాణా సామాగ్రి, ఫర్నిచర్ పూర్తిగా నీట మునిగిపోయాయి. బాధితుడు ప్రకాష్ రావు తెలిపిన వివరాల ప్రకారం 3వ వార్డులోని ఆయన ఇంటి ముందు ఉన్న ఖాళీ స్థలంలో స్థానిక మాజీ కౌన్సిలర్, స్క్రాప్ వ్యాపారి భారీగా ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతర పాత ఇనుప వస్తువులను డంప్ చేశారు. సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి ఆ ఖాళీ స్థలంలో ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతర వ్యర్థ వస్తువులన్నీ కొట్టుకువచ్చి ఇంటి ముందు ఉన్న ప్రధాన నాళా (కాలువ)లో అడ్డుగా పడ్డాయి. దీంతో కాలువ నీరు వెళ్లే మార్గం లేక వరద నీరంతా ఒక్కసారిగా ప్రకాష్ రావు ఇంట్లోకి చేరింది. ఇంట్లో నిల్వ ఉంచుకున్న బియ్యం మూటలు, విలువైన ఫర్నిచర్, ఇతర గృహోపకరణాలు పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో ప్రకాష్ రావు కుటుంబం నివ్వెరపోయింది. రాత్రి సమయంలోనే మున్సిపల్ అధికారులకు ఎన్ని మార్లు ఫోన్ చేసినా తెల్లవారే సరికి ఏ ఒక్క అధికారి కూడా తమ ఇంటి వైపు రాలేదని బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు విషయం తెలుసుకున్న 3వ వార్డు ప్రస్తుత కౌన్సిలర్ కొమ్ము సుధాకర్ ఉదయాన్నే అక్కడికి చేరుకున్నారు. మున్సిపల్ సిబ్బందిని వెంటనే పిలిపించి కాలువలో అడ్డుపడిన స్క్రాప్ వస్తువులను తొలగించి, ఇంట్లోని వరద నీటిని బయటకు పంపేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కౌన్సిలర్ సుధాకర్‌కు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. జననివాసాల మధ్య ఇలాంటి స్క్రాప్ వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రాణాలకే ముప్పు వస్తోందని, తక్షణమే వాటిని దూరప్రాంతాలకు తరలించేలా మున్సిపల్ కమిషనర్, అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

ఓదెల రజక సంఘం అధ్యక్షులుగా రమేష్.

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెలలో రజక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం అధ్యక్షులుగా పైడిపల్లి రమేష్ ఉపాధ్యక్షులుగా శాతల్లా విష్ణు ను అలాగే ఇతర సభలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ సంగం అభివృద్ధికి పాటుపడతామని ఎవరికి సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రామడుగు వెంకటేష్, చంద్రయ్య రామస్వామి రవి శ్రీనివాస్ మొండి కిషన్ శేఖర్ వెంకటేష్ కుమార్ వీరయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు .

పోలీస్ సిబ్బంది అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పోలీస్ సిబ్బంది అందరూ అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. మంగళవారం రోజున ఆయన కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్ ను సందర్శించి, హెడ్‌క్వార్టర్స్ తో పాటు ఆరఐ కార్యాలయం, డాగ్ స్క్వాడ్ గదులను, ఇతర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ఉన్నతాధికారులతో మాట్లాడి సిబ్బంది యొక్క పూర్తి వివరాలు, వారి విధి విధానాలు, నిత్యం నిర్వహిస్తున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్పెషల్ పార్టీ సిబ్బంది విధులు, ప్రతిరోజూ ఆర్మ్డ్ హెడ్‌క్వార్టర్స్ లో నిర్వహించే వివిధ కార్యక్రమాల రికార్డులను స్వయంగా తనిఖీ చేశారు. హెడ్‌క్వార్టర్స్ లోని అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పోలీస్ విభాగంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, సిబ్బంది అందరూ అత్యంత క్రమశిక్షణతో తమ విధులను నిర్వహించాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా మాసుకోవాలని, పరిసరాలను ఎల్లప్పుడూ అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. కార్యాలయ ప్రాంగణాన్ని సక్రమంగా, క్రమపద్ధతిలో నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని ఆదేశించారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే విజయాలకు చేరువ...



.ాసుల్తానాబాద్, ప్రభాతవార్త:

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గర్రెపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి విలువలు పెంపొందితే వారు మత్తు పదార్థాల బారిన పడరని అన్నారు. మాదకద్రవ్యాలు మొదట ఆకర్షణీయంగా కనిపించినా, అనంతరం వ్యసనంగా మారి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని హెచ్చరించారు. విద్యార్థులు తమ గ్రామాలు, కాలనీల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ "యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా వ్యవహరించాలని సూచించారు.పాఠశాలల నుంచే మాదకద్రవ్యాలపై అవగాహన పెంపొందించడం ద్వారా సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దవచ్చన్నారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కష్టపడాలని, క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయాన్ని అందుకోగలడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు, పెద్దపల్లి నార్కోటిక్ టీం ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ఎస్సైలు చంద్రకుమార్, మల్లేష్, మధుకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన పౌరుడుగా ఎదగాలి



రామగిరి ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరుడుగా ఎదగాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ అన్నారు. డ్రగ్స్ వినియోగంపై మండలంలోని వన్నారు కస్తూరిబా పాఠశాల లో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవా లన్నారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో పాలుపంచుకోవాలని కోరారు. మత్తు పదార్థాల భారిన పడడం వల్ల బంగారు భవిష్యత్ నాశనం అవుతోందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలు, సమాజంలో గౌరవం లేకుండా పోతుందన్నారు. ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు, ఏ ఇతర దేశాలకు కూడా వెళ్లే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందన్నారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే సమాచారం తెలుపాలన్నారు. అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకతపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్కూల్ సిబ్బందికి సన్మానం

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జున నగర్ ప్రీ ప్రైమరీ స్కూల్ కు నూతనంగా ఎన్నికై వచ్చిన పాఠశాల బోధకురాలుగా మద్ది స్రవంతి ఆయా గా బీరం సునీత లు విధుల్లో జాయిన్ అయిన సందర్భంగా స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ వారికి కృతజ్ఞతలు తెలిపి నూతనంగా ఎంపికైన టీచర్ ను ఆయా ను సన్మానించి అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ను ఉన్నతంగా తీర్చిదిద్ది ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా మన ప్రభుత్వ విద్యాసంస్థలు ఉండాలని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని అలాగే ఓదెలకు మొట్టమొదటి ప్రీ ప్రైమరీ స్కూల్ మంజూరు చేసిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపితే వారి భవిష్యత్తు కు మేము భరోసా ఇస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ ఎంఈఓ రమేష్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ ప్రిన్సిపల్. రమేష్ పాల్గొన్నారు

ఓదెలలో రైతు వేదిక లో విత్తన మేళా.

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రం లోని రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ మంగళవారం రైతు వేదికలో విత్తన మేళా అనే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన రైతు సోదరులు ఆరుతడి పంటలు, తక్కువ కాల పరిమితి ఉన్న వరి రకాలను సాగు చేయాలి అని రైతులకు సూచించారు ఈ సందర్భంగా రైతు వేదిక లో ప్రభుత్వం నిర్ణయించిన బోనస్ వర్తించే 7 రకాల సన్న వడ్ల విత్తనాలను విత్తన మేళా లో పెట్టారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు విత్తనాలను కొనుగోలు చేశారు

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులకు, పదోన్నతి పొందిన ఎంపీఓ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు ఎంపిడిఓ అంజుమ అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు. పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఎంపీఓ పి. నీరజ, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, రవీందర్, మోనిక, లక్షి ్మ, ఆదిరెడ్డి, ప్రశాంత్, శ్యామల లను మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ



అంజుమ మాట్లాడుతూ.. మండలంలో బదిలీపై వెళ్తున్న సిబ్బంది అందరూ ప్రభుత్వ లక్ష్యాల సాధనకు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. పదోన్నతి పొందిన ఎంపీఓ పి. నీరజ సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. బదిలీలు ఉద్యోగ జీవితంలో భాగమేనని, వెళ్లిన చోట కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీఓ నీరజ తమ పదవీకాలంలో పంచాయతీ కార్యదర్శులందరినీ ఒక కుటుంబంలా నడిపించారని, క్షేత్రస్థాయిలో ఎదురైన ప్రతి సమస్యలోనూ తమకు మార్గదర్శిగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. బదిలీపై వెళ్తున్న తోటి కార్యదర్శి మిత్రులు మండల అభివృద్ధిలో పోషించిన పాత్ర మరువలేనిదని, వారి కొత్త ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి, మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డిఎస్పి ఏ.రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సీఐ కే. లక్షి ్మనారాయణ ఆధ్వర్యంలో గంజాయి మరియు మత్తు పదార్థాల పై కోరుట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహిం చారు. కోరుట్ల ఎస్సై ఏం. చిరంజీవి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో యువత, కొత్త కొత్త వ్యక్తుల పరిచయాలతో, మొదటి రుచి (ఫస్ట్ టెస్ట్) ఎలా ఉంటుందో తెలుసుకోవాలనే కోరికతో మత్తు పదార్థాల వైపు ఆకర్షించ బడుతున్నారు. ఒక మనిషి తన యొక్క విచక్షణ జ్ఞానం కోల్పోయి శరీరంలోని ముఖ్యమైన అవయవాలు బ్రెయిన్ హాట్, లివర్, కిడ్నీ, ఊపిరితిత్తులు, రక్తం, నాడీ వ్యవస్థ పైన మత్తు పదార్థాల ప్రభావం వలన మంచి ఆరోగ్యాన్ని, దృఢమైన శరీరాన్ని కోల్పోయి తాను జీవితంలో ఏదీ సాధించలేని నిస్సహాయుడిగా మిగిలిపోతారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రెహమాన్, సాహితీ, ఉపన్యాసకులు, పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయంలో సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ వసంత తిరుమల అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ గారు హాజరు కాగా సమావేశంలో పొందుపరచిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణములోని అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని, నీటి ఎద్దడి గురించి వార్డు సభ్యులందరు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. చైర్ పర్సన్, సభ్యులందరూ ప్రస్తుత వర్షాకాల దృష్ట్యా అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయలని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ సిబ్బందినీ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిల్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర, డిప్యూటీ డీఈఈ, మేనేజర్,టీపీవో, జె ఏ ఓ, ఆర్ఓ, ఎస్సై, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం కోరుట్లలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో వోదెల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే "ఫ్రైడేడ్రైడే" కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు అందేలా తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. డయేరియా నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రల పంపిణీ, సురక్షి త తాగునీటి వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సి న అవసరంపై విస్తృతంగా చర్చించారు. గ్రామస్థులకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ సమీనా తబస్సుమ్, మండల విద్యాధికారి నరేషం,హెల్త్ సూపర్వైజర్లు ధనుంజయ్, భూషణ్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మన్నెగూడెం రైతు వేదికలో విత్తన మేళా

భీమారం , ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమం మంగళ వారం మన్నెగూడెం గ్రామ రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఏవో) కీర్తికుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఏడు రకాల ధృవీకరించిన విత్తనాలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించారు. నాణ్యమైన విత్తనాల వినియోగంతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు విత్తనాలు అందజేశారు. ఏఈఓ సురేందర్ నాయక్, గల్ఫ్ కన్వీనర్ నరేష్ రెడ్డి, మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

మేడిపల్లిలో విత్తన మేళా ప్రారంభం

జూన్ 30 వరకు రైతులకు సన్నరకాల వరి విత్తనాల విక్రయం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక విత్తన మేళాను మంగళవారం పోరుమల రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి షాహిద్ అలీ ప్రారంభించారు. ఈ మేళా జూన్ 30 వరకు పోరుమల, మేడిపల్లి రైతు వేదికల్లో కొనసాగనుంది. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం బోనస్ అందిస్తున్న కేఎన్ఎం 1638, కేఎన్ఎం7715, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్ 44, బిపిటి 5204 తదితర సన్నరకాల వరి విత్తనాలు అందుబాటులో ఉంచామనిషి, ఈ రకాల సాగు ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందవచ్చని అధికారులు తెలిపారు. రైతులు సిఫార్సు చేసిన విత్తనాలను సాగు చెయ్యాలని సూచించారు. సర్పంచ్ గుయ్య అంజన్న వ్యవసాయ విస్తరణ అధికారులు గంగ లక్షి ్మ, సృజన, రైతులు క్యాతం శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్, గంగాశేఖర్, హబీబ్ పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోవాలి



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలో అక్రమ లేవట్లు చేపడుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సమావేశంలో బిజెపి 11వ కౌన్సిలర్ కస్తూరి లక్షి ్మనారాయణ అన్నారు. కోరుట్ల మున్సిపల్ మీటింగ్లో కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్షి ్మనారాయణ మాట్లాడుతూ పట్టణంలో సర్వేనెంబర్ 451 /1/1/2, 452/3, 451/1/1/2/1/3, 452/1/2 లో అక్రమంగా లేఔట్ లేకుండా ప్లాట్లు విక్రయించినట్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అక్రమ లే అవుట్ల ప్రాంతంలో మున్సిపల్ పక్షాన బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు. పట్టణంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉన్న దృష్ట్యా ఇంకా 5 వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, పట్టణంలో విపరీతమైన కుక్కల బెడద ఉన్న దృష్ట్యా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ రుద్ర సుజాత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు, శ్రీకాంత్ కలాల స్వప్న, సోరుపాక రమాదేవి లు పాల్గొన్నారు.

సన్న రకాల విత్తనాలతో ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందాలి

మల్యాల/ ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్లో సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, మంగళవారం మండలంలోని మానాల ,తాటి పల్లి రైతువేదికలలో రైతు విత్తన మేళ సందర్భంగా ప్రత్యేక కౌంటర్లలో ఏర్పాటుచేసిన వరి సన్న రకాల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు,కార్యక్రమంలో మానాల సర్పంచ్ పాపారావు తో పాటు ఏఈవోలు వరుణ్ ,శ్రీలేఖ, శ్రీనివాస్, ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు

జగిత్యాల లో ఎబివిపి బంద్ విజయవంతం

జగిత్యాల టౌన్. ప్రభాతవార్త..



ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని భర్తీ చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టాను రాజ్యాంగ వసూలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎ బి వి పి నాయకుల జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పాఠశాలల బంద్ చేపట్టారు.సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాపాక నిఖిల్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేకపోవడం ప్రహరీ గోడలు భద్రత లాంటి లోపించి అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు .ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులను పెంచుతూ వసూలు చేస్తూ పాఠశాల కేంద్రంగా పుస్తకాలను యూనిఫాములను అమ్ముతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్న పట్టించుకోవడానికి మండల విద్యాధికారులు జిల్లా విద్యాధికారులు లేకపోవడం చాలా బాధాకరం సిగ్గుచేటు అని ఎద్దేవ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 వేల పాఠశాలలు ఉంటే దాదాపు 23 వేల పాఠశాలలను మూసివేసే నీచమైన కుట్రకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు.ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ము కాయడం కోసం ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేయాలనే చూస్తుంది ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేసి నూతన విద్యా విధానం 2020 నీ తక్షణమే అమలు చేసి నాణ్యమైన విద్యా బోధనకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం పెట్టిస్తానని మాటలకే పరిమితం అవుతున్నారు తప్ప ఇప్పటివరకు ,ఏ పాఠశాలలో ప్రారంభం చేశారు తెలుపాలని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ముద్దు నిద్ర వేడి ప్రభుత్వ పాఠశాలలపై చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుందారపు రాజు ,మనోజ్ ,రాహుల్ రాజు, పునీత్ ,చందు, తిరుపతి, మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాదుకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గెడిటెడ్ అధికారుల సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాకు బదిలీలపై నూతనంగా విచ్చేసిన జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ ని. జిల్లా కోశాధికారి పద్మా మేడం. జిల్లా బిసి అభివృద్ధి అధికారి జయరాజ్ సర్. మరియు జిల్లా ఆడిట్ అధికారి జోయల్ సర్ ని జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం తరఫున మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి రవిబాబు గౌరవ అధ్యక్షులు వెంకట కిషన్. అసోసియేటెడ్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి. కోశాధికారి గణేష్. సంఘ నాయకులు శ్రీనివాస్. అశోక్ రాజు. జలంధర్ రెడ్డి. రచన. విజయేందర్.ఆదిత్య.. వినయ్. నాయక్. గౌస్ ఖాన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

సన్నరకాల వరి సాగుపై రైతులకు అవగాహన

కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో రైతు నేస్తం

- విత్తన మేళా

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్ దృష్ట్యా రైతులను సన్నద్ధం చేసే లక్ష్యంతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమంతో పాటు విత్తన మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వం సిఫార్సు చేసిన వరి సన్నరకాల విత్తనాలను పరిచయం చేస్తూ వాటి ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీపీటీ5204, ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కెఎన్ఎం 1638, డబ్ల్యూజీఎల్44, కెఎన్ఎం7715 రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు. రైతులు ఈ సన్నరకాల వరిని సాగు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులతో పాటు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను పొందవచ్చని అధికారులు సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీడీఏ (ఆత్మ) డాక్టర్ జాన్ సుధాకర్ మాట్లాడుతూ కేత్ బచావో అభియాన్ లక్ష్యాలను వివరించారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడటం, సేంద్రియ పదార్థాల వినియోగాన్ని పెంచడం, మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములను అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, ఏఈఓలు రాజేష్, తేజస్విని, శ్రీలతతో పాటు అభ్యుదయ రైతులు పాల్గొని పంటల సాగు, విత్తనాల ఎంపిక, భూసార పరిరక్షణ అంశాలపై చర్చించారు. రైతులు అధిక లాభదాయకమైన సన్నరకాల సాగువైపు అడుగులు వేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

కలెక్టర్ సత్య ప్రసాద్ ను కలిసిన పీఎం శ్రీ బీర్పూర్ పాఠశాల విద్యార్థులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ డిఇఓ రాము, విద్యాధికారులు కలసి పూల మొక్కను అందజేశారు."స్వచ్ఛ ఎవం హరిత విద్యాలయ పురస్కారానికి జాతీయస్థాయిలో ఎంపికైన పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల" గత విద్యా సంవత్సరంలో 2025 26 నిర్వహించిన స్వచ్ఛ ఎవం హరిత విద్యాలయ పురస్కారాలలో జాతీయస్థాయిలో నిర్వహించిన స్వచ్ఛ విద్యాలయ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 10 పాఠశాలలు ఎంపిక అవగా అందులో జగిత్యాల జిల్లా నుండి పీఎంశ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ఎంపిక కావటం జరిగింది. స్వచ్ఛత పరిశుభ్రత లాంటి ఆరు అంశాల ప్రాతిపదికన జిల్లాలోని 1046 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు ఆరు అంశాలలో పోటీ పడగా పిఎం శ్రీ బీర్పూర్ పాఠశాల జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ ఆరు అంశాలలో నిర్వహించిన మూల్యాంకనంలో అన్ని అంశాలు అమలు చేసినందుకు ఉత్తమ గణాంకాలతో జాతీయ స్థాయిలో పురస్కారం అందుకునేందుకు అర్హత సాధించింది . ఇట్టి సందర్భంలో గౌరవ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ జిల్లా నుండి జాతీయస్థాయిలో ఎంపిక కావటం జిల్లాకు గర్వకారణమని ఇదే తరహాలో మునుముందు కూడా అన్ని పాఠశాలలు ఈ విధంగా కృషి చేసి విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించాలని, ఇలాంటి పాఠశాలలు ఇంకా తయారు కావాలని వీరికి జాతీయస్థాయిలో పురస్కారం లభించడం సంతోషకరమని బీర్పూర్ ప్రాథమిక పాఠశాల సిబ్బందిని సుదర్శన్, రమాదేవి, నాగలక్ష్మి లను అభినందించారు . ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కే రాము సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్

అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ నరేష్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై అనుమండ్ల నరేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల బారిన పడితే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఒకసారి అలవాటు అయితే దాని నుంచి బయటపడటం కష్టమని, అందువల్ల విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, సీనియర్ అధ్యాపకులు కె. వేణు, సీహెచ్. జయపాల్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ పి. తిరుపతి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడే లక్ష్యంతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు యువత ఆరోగ్యాన్ని, విద్యా భవిష్యత్తును, కుటుంబ సంబంధాలను , సమాజ శాంతి భద్రతలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వివరించారు.ఈ సందర్భంగా పోలీసులు అధికారులు మాట్లాడుతూ.... మాదకద్రవ్యాల వ్యసనం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశ అభివృద్ధిని కూడా దెబ్బతీసే సామాజిక సమస్యగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు స్నేహితుల ప్రభావం, తప్పుడు ప్రచారం లేదా ఆసక్తి కారణంగా మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే గంజాయి, డ్రగ్స్, నిషేధిత మత్తు పదార్థాల వినియోగం, రవాణా, నిల్వ మరియు విక్రయం చట్టరీత్యా నేరమని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత తమ జీవిత లక్ష్యాల సాధన కోసం విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఇతర సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలో ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఎక్కడైనా తెలిసినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్100కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమాలలో పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

బిల్డర్ అనుమానాస్పద మృతిగా నమోదైన కేసు.. హత్య కేసుగా నిర్ధారణ. బంగారు చైన్, హత్యకు ఉపయోగించిన గొడ్డలి స్వాధీనం.





మెట్‌పల్లి,ప్రభాతవార్త: పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఈనెల20న జరిగిన దాసరి రాజేంద్ర ప్రసాద్(55) అనుమానాస్పద మృతి కేసును మెటుపల్లి పోలీసులు ఛేదించి,హత్య కేసుగా నమోదు చేసి నిందితుడి ని అరెస్ట్ చేశారు.కాగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెటుపల్లి డీఎస్పీ ఏ. రాములు పర్యవేక్షణలో, మెట్పల్లి సీఐ బి.సురేష్ బాబు నేతృత్వంలో ఎస్ఐ కిరణ్ కుమార్,ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ అనిల్ కుమార్, సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు నిర్వహించి కేసును చేధించి నట్లు పట్టణంలోని పోలీస్ స్టేటన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెటుపల్లి డీఎస్పీ రాములు వివరాలు వెల్లడించారు.పట్టణంలోని ఆదర్శ నగర్‌కు చెందిన దాసరి రాజేంద్రప్రసాద్ వృత్తి రీత్యా బిల్డర్‌గా పనిచేస్తూ..కొత్త ఇళ్ల నిర్మాణాలు చేపడుతూ ఉండగా..ఈక్రమంలో హనుమాన్ నగర్‌లో నిర్మిస్తున్న ఇంటి వద్ద టైల్స్, పెయింటింగ్ పనుల కోసం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గౌతమ్ కుమార్ అనే కార్మికుడిని పనిలో పెట్టుకున్నాడు.ఈనెల20 శనివారం రాత్రి సమయంలో రాజేంద్రప్రసాద్ హనుమాన్ నగర్‌లో నిర్మిస్తున్న ఇంటి కాంపౌండ్ లోపల తలకు తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.ఈవిషయమై మృతుడి భార్య దాసరి యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్పల్లి పోలీస్ స్టేషన్‌లో మొదట అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సంఘటన స్థల పరిశీలన,మృతదేహంపై ఉన్న గాయాలు,మృతుడి మెడలో ఉన్న బంగారు చైన్ కనిపించకపోవడం, కుటుంబ సభ్యులు,సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు, ఇతర ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించగా,ఇది హత్యగా నిర్ధారణ అయిందని డీఎస్పీ తెలిపారు.అనంతరం కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు కొనసాగించగా..మృతుడి వద్ద పని చేస్తున్న గౌతమ్ కుమార్‌పై అనుమానం ఏర్పడగా.. నిందితుణ్ణి అదుపులోకి తీసుకుని విచారించగా.. నిందితుడు గౌతమ్ సుమారు మూడు నెలల క్రితం మెట్పల్లి పట్టణానికి చెందిన దాసరి రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి హనుమాన్ నగర్‌లో కొత్త ఇంటి నిర్మాణం చేపడుతుండగా, ఆ ఇంటిలో టైల్స్,పెయింటింగ్ పనులు చేయడానికి టేకేదార్ సునీల్ నిందితుణ్ణి పనిలో చేర్పించగా.. నిందితుడు తనకు వచ్చే కూలీ డబ్బులు సరిపోవడం లేదని భావించి, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాజేంద్రప్రసాద్ మెడలో ఉన్న బంగారు చైన్, చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని దొంగి లించాలని నిర్ణయించుకున్నాడు. అదే సమయంలో పని సక్రమంగా చేయడం లేదని రాజేంద్రప్రసాద్ పలుమార్లు మందలించడంతో అతనిపై కోపం పెంచుకున్నాడు,అతన్ని కొట్టి బంగారు వస్తువులు తీసుకుంటే తనను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తాడని,చంపి బంగారు వస్తువులు తీసుకుంటే ఎవరూ పట్టుకోలేరని భావించి ముందుగానే పథకం వేసుకున్నట్లు తెలిపాడు.సంఘటనకు ముందు నిందితుడు ఒక గొడ్డలిని కొనుగోలు చేసి సిద్ధం చేసుకుని..నిర్మాణ స్థలం వద్ద రాజేంద్ర ప్రసాద్‌తో వాగ్వాదం జరిగిన అనంతరం, నిందితుడు తన వద్ద ఉన్న గొడ్డలితో అతని తలపై బలంగా కొట్టి హత్య చేసి,అతని మెడలో ఉన్న బంగారు చైన్ తీసుకొని వెళ్లినట్లు, సంఘటన అనంతరం తనపై అనుమానం రాకుండా ఉండేందుకు ఏమీ తెలియనట్లు రాజేంద్రప్రసాద్ ఇంటికి వెళ్లి, రాజేంద్రప్రసాద్ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు అని అతని భార్యకు చెప్పాడు.అనంతరం తిరిగి సంఘటన స్థలానికి వెళ్లి గొడ్డలిని పెయింట్ బకెట్‌లో పెట్టుకొని ఆదర్శనగర్‌లోని మృతుడు నివాసం ఉండే ఇంటి వద్ద మెట్ల కింద దాచి పెట్టినట్లు విచారణ లో నిందితుడు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాగా నిందితుడి వద్ద బంగారు చైన్, ద్విచక్ర వాహనం,మొబైల్ ఫోన్, హత్యకు ఉపయోగించిన గొడ్డలి స్వాధీనం చేసుకున్నట్లు.. కేసును ఛేదించడంలో కృషి చేసిన మెట్పల్లి సీఐ బి.సురేష్ బాబు,ఎస్ఐ కిరణ్ కుమార్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఎస్ఐ లు నవీన్ కుమార్,అనిల్ కుమార్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించినట్లు డీఎస్పీ రాములు తెలిపారు.



అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అరుణ్ కు పదోన్నతి

అరుణ్ కుమార్ కు అటవీ శాఖ రేంజ్ అధికారిగా పదోన్నతి పట్ల సిబ్బంది హర్షం.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: మెటుపల్లి అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బొల్లోజు అరుణ్ కుమార్ కు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ అటవీ శాఖ రేంజ్ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ అటవీ శాఖ ఉన్నతాధికారులు మంగళ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. మెటుపల్లి రేంజ్ అటవీశాఖ పరిధిలో విధి నిర్వహణలో తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసారు.కాగా అరుణ్ కుమార్ మెటుపల్లి అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిగా విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేశారని, ఆయనకు పదోన్నతి లభించడం పట్ల మెటుపల్లి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కుస్తాపూర్ వాసి శ్రీనివాస్ కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ కి కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ప్రధానం చేశారు. కాకతీయ యూనివర్సిటీ వ్యాపార వాణిజ్య విభాగంలో రిటైర్డ్ ఆచార్యులు డా. వి. వి. సుబ్రమణ్య శర్మ మార్గదర్శకంలో శ్రీనివాస్ గ్రామీణ యువతలో ఔత్సాహిక ప్రవర్తనపై పరిశోధన చేసినందుకు పిహెచ్ డి ప్రధానం చేశారు. డాక్టరేట్ పొందిన శ్రీనివాస్ ను యూనివర్సిటీ వ్యాపార వాణిజ్య విభాగ డీన్,చైర్మన్, ప్రిన్సిపల్, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

దూకి దున్నే అరక అద్దెకు దొరకడం రైతుకు కష్టంగా మారింది

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న ఈ సమయంలో దూకి దున్నే అరక (కాడెద్దు, నాగలి) అద్దెకు దొరకడం రైతులకు పెద్ద సమస్యగా మారింది. ఒకప్పుడు గ్రామాల్లో దాదాపు ప్రతి ఇంటిలో రెండు లేదా మూడు జతల ఎద్దు, పాడి ఆవులు, గేదెలు ఉండటంతో ఎద్దులతో దున్నే అరకలు సులభంగా అందుబాటులో ఉండేవి అలాగే రైతు తన భూములు సేంద్రియ ఎరువుల చల్లి ఆరోగ్యంగా జీవించాడు. వర్షాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైతే రైతులు ఒకరికి ఒకరు సహకరిస్తూ పరస్పరం పనులు చేసుకునే సంప్రదాయం ఉండేది. అయితే ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ట్రాక్టర్ల వినియోగం పెరగడంతో సంప్రదాయ అరకలను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ప్రస్తుతం కలుపు నియంత్రణ, నేల పొరలను సడలించడం వంటి పనులకు అరక అవసరం ఎక్కువగా ఉన్నప్పటికీ, అవసరమైన సమయంలో అద్దెకు దొరకడం రైతులకు ఇబ్బందిగా మారుతోంది. గతంలో వర్షాకాలం ప్రారంభం కాగానే రైతులు పసుపు, పత్తి, తదితర ఆరుతడి పంటల సాగు కోసం కార్డెద్దులను ముందుగానే బుక్ చేసుకునేవారు. ప్రస్తుతం అరకల కొరత కారణంగా అద్దె ధరలు కూడా పెరిగాయి. గతంలో తక్కువ ఖర్చుతో లభించిన అరకలు ఇప్పుడు అధిక ధరలకు మాత్రమే దొరుకు తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి అరక అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ పనులు ఆలస్యమవు తున్నాయని, దీనివల్ల పంటల దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. సంప్రదాయ వ్యవసాయ పరిసారాల పరిరక్షణకు వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామ స్థాయిలో రైతు సంఘాలు అరకల అందుబాటుపై దృష్టి సారించాలని కోరుతున్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా రైతుల వ్యయభారం తగ్గడంతో పాటు సేంద్రియ ఎరువుల లభ్యత కూడా పెరుగుతుందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మెట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనికెల నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దుతో ఆయన ఆశయాలు సాకార మయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు బోడ్ల ఆనంద్, కోయల్‌కర్ లింగేశ్వర్, సీనియర్ నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి, జూంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, లోలపు అనిల్, భోగ దత్తు, గుంటుక హనుమాన్లు, తల్లోజు భాస్కర్, పానికంటి శ్రీనివాస్, అంబల జగన్మోహన్, రాంపల్లి రఘుపతి, మద్దెల లావణ్య, సోమిడి సునీత, జక్కని కుందన్, తోకల సత్యనారాయణ, గుండు ప్రభాకర్, గుండు మోహన్, నూనె క్రాంతి, కొయ్య లక్ష్మణ్, సుతారి భూమారెడ్డి, నేమూరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

మండలంలో విత్తన మేళా

- రైతులకు ఆధునిక సాగుపై అవగాహన



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళా విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు వరి వంగడాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయా వంగడాల ప్రత్యేకతలు, దిగుబడి సామర్థం, సాగు విధానాల గురించి వివరించారు. పంటల్లో సమతుల్య పోషక నిర్వహణ కోసం నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, వాటి ప్రయోజనాలు, ఖర్చు తగ్గింపులో వాటి పాత్ర, పర్యావరణ పరిరక్షణకు కలిగే మేలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు బండి రాజేష్, పోనకంటి వెంకట్, వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్, సాగర్, రావళిక, సాయికృప, విత్తన డీలర్లు, విత్తన కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల బంద్ విజయవంతం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల బందును విజయవంతం చేశారు . ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బదులుగా వేలాది పాఠశాలలను మూసివేసే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించాలని

శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

బలిదాన్ దివాస్ సందర్భంగా మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రములో స్వామి వివేకానంద విగ్రహం వద్ద శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమములో భాజపా మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి,మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరీ గోపి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,చిట్నేని శ్రీనివాస్ రావు,కారెడ్ల రమేష్ రెడ్డి,మెంగని మహేందర్,బాధ నరేష్,తాండ్ర రామ్ గోపాల్,కామెటీకారి పద్మ,పప్పుల శ్రీకాంత్,దీటీ సత్తయ్య,వేణు గోపాల్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులు 100 శాతం హాజరు అయ్యేలా చూడాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం, విద్యార్థుల హాజరు, పరిశుభ్రత అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకులాలు, గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాల జిల్లా బాధ్యులు, జిల్లా విద్యాధికారి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా ఆయా విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తప్పనిసరిగా ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. దీని కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు జాగ్రత్తగా భద్రపర్చాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలు సరఫరా చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. దీని పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అన్ని విద్యాలయాల్లో విద్యార్థులు 100 శాతం హాజరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం విద్యా బోధన చేయాలని తెలిపారు. గతంలో నియమించిన ప్రత్యేక అధికారులు షెడ్యూల్ ప్రకారం తమ పరిధిలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, డీటీడబ్ల్యూఓ సంగీత, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం (టిఫిన్) అందించే కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం, పాఠశాలల ద్వారానే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిరిసిల్ల టౌన్ సెక్రెటరీ రుద్రవేణి ధనుష్ , పెన్యాల శివ , ఇనగందుల శ్రీనివాస్ , సాయి తేజ , ఏబీవీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

సన్నాలు వేయండి...బోనస్ పొందండి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ సూచించిన వరి సన్న రకాలను వేసి రైతులు ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని డి సీ వో రామకృష్ణ సూచించారు.మండల కేంద్రములో విత్తన మేళా ప్రారంభం కార్యక్రమానికి మంగళవారం ఆయన పాల్గొన్నారు.ఈ విత్తన మేళాలో ప్రభుత్వం బోనస్ అందిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు.కే ఎన్ ఎం 1638,కే ఎన్ ఎం 7715,ఆర్ ఎన్ ఆర్ 15048,హెచ్ ఎం టి సోనా,జై శ్రీరామ్,వరంగల్ 44,బి పి టి 5204 ప్రభుత్వం సూచించే వరి సన్న రకాలు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని కోరారు.ఈ కార్యక్రమములోస్థానిక సర్పంచ్ రాజు,మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్,ఏ ఎం సీ వైస్ చైర్మన్ ప్రసాద్,ఏ ఈ వో లు,రైతులు పాల్గొన్నారు

బోరు మోటర్ల కేబుల్ వైర్ల చోరీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో బోరు మోటార్ల కేబుల్ వైర్ల చోరీ జరిగింది. స్థానిక పెద్ద కాలువ పరిసర ప్రాంతంలోని వ్యవసాయ భూముల వద్ద ఉన్న బోరు మోటార్ల వైర్లను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించికెళ్లారు. నీళ్లు పెట్టడానికై తెల్లవారి బోరు మోటార్ల వద్దకు వెళ్లిన రైతులు మోటార్ల వద్ద వైర్లు కోసి ఉండడం చూసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాదాపు 11 మంది రైతుల బోరు మోటార్ వైర్లను దొంగిలించికెళ్లినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే ఎస్సై శ్రీకాంత్ స్థానిక సంఘటన స్థానానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నారు పోసి నీరు పెట్టే క్రమంలో మోటార్ల వద్ద కేబుల్ వైర్లు దొంగలించడంతో తీవ్రంగా నష్టపోయినట్లు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగిలించిన దుండగులను పట్టుకొని న్యాయం చేయాలని టిఆర్ఎస్ నాయకులు కూర సురేష్. రైతులు గంట అశోక్, పల్లె శ్రీనివాస్, వేషాల రామచంద్రం, నారాని దేవయ్య, గంట రాజు, దేవయ్య, కోట భూమయ్య, పట్నం ఎల్లయ్య, దుంపలపల్లి రాజు, మెల్ల సాయిలు ఈ సందర్భంగా ఎస్సై కి విజ్ఞప్తి చేశారు .

సిరిసిల్ల వార్త

విత్తన మేళా సద్వినియోగం చేసుకోవాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన విత్తన మేళ ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం సూచించిన 7 రకాల సన్న వరి విత్తనాలను ప్రదర్శించారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే విధంగా ప్రభుత్వం విత్తన మేళ ఏర్పాటు చేసినట్లు వివరించారు. విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు రైతులు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు దేవరాజు, రాజనర్సు, మండల డీలర్లు, రైతులు వెంకటి, సత్యంరెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ్యగా నెహ్రూ నగర్ ప్రాథమిక పాఠశాల

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఖిస్వచ్ఛ విద్యాలయ2026 పురస్కారాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. ఈ పురస్కారాలకు రాష్ట్ర వ్యాప్తంగా పది పాఠశాలలు ఎంపిక కాగా, అందులో జిల్లా నుంచి ఏకైక బడిగా నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జాతీయ స్థాయి గుర్తింపు సాధించింది. పాఠశాలలో సురక్షిత తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఇంకుడు గుంతలు, బడి తోట, చెత్త నిర్వహణ తదితర అంశాలను జాతీయ స్థాయి పరిశీలకుల బృందం స్వయంగా పరిశీలించి ఈ అవార్డును ఖరారు చేసింది. ఈ అపూర్వ విజయం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అన్నారు. తమకు నిరంతరం ప్రోత్సాహం అందించిన డీఈఓ, ఇతర విద్యాశాఖ అధికారులకు, బడి అభివృద్ధికి సహకరించిన దాతలు, మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరమ్మ ఇండ్ల అవకతకాలపై టోల్ ఫ్రీ కి ఫిర్యాదు చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంభీరావుపేట మండల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై వస్తున్న ఆరోపణలపై ఎంపీడీవో స్పందించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లేదా నిర్మాణం కొరకు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసిన పక్షంలో టోల్ ఫ్రీ 18005995991 నెంబరకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయములో ఎవరైనా మీ దగ్గర ఖర్చుల కొరకు డబ్బులు అడిగిన చో మీరు లికిత పూర్వకంగా మరియు మోకికంగా బాధితులు, ప్రజలు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు.

శ్రీ కృష్ణ గోశాలకు వరి గడ్డి కట్టల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రములో ఉన్న శ్రీకృష్ణ గోశాలలో ఉన్న గోవులకు మంగళవారం వరి గడ్డి కట్టలను అందించారు.మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్ ట్రాక్టర్ ట్రిప్పు వరి గడ్డి కట్టలను తన స్వంత ఖర్చులతో నిర్వాహకులకు అందించారు.వేసవిలో గోవుల ఆకలిని తీర్చేందుకు చిన్న సాయం అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూనబోయిన బాలరాజు,పర్స ఐలయ్య,గుర్రం వినయ్ రెడ్డి,జంగిటి కొమురయ్య ఉన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ

ప్రభుత్వ విద్యను బలోపేతం

చేయడమే లక్ష్యం

కండ్లపల్లి సర్పంచ్ తోగిటి సత్తవ్వ

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు ఏకరూప దుస్తుల (యూనిఫాం) పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తోగిటి సత్తవ్వ, గ్రామ నాయకులు తోగిటి సురేందర్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు తమ చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తోగిటి సత్తవ్వ , నాయకులు సురేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, వైద్య అవకాశాలను గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా చిన్న పిల్లలను బాల్యం నుంచే అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ పాఠశాలలకు పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం బడులలో మరియు అంగన్‌వాడీలలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫాంలు, క్రీడా పరికరాలు, మరియు విజ్ఞాన పరికరాలను ఉచితంగా అందజేస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోందని వివరించారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా వసతులు ఉన్నాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చదివించాలని కోరారు. బాల్యంలోనే పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఎంతగానో ప్రోత్సహిస్తోందని సర్పంచ్ సత్తవ్వ పేర్కొన్నారు. కేంద్రాలలో చిన్న పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటల ద్వారా విద్యాబోధన అందుతుందని, కాబట్టి అర్హులైన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. గ్రామంలో విద్యా ప్రమాణాల పెంపునకు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల చెంతకే నాణ్యమైన సేవలు

విత్తన మేళాతో అన్నదాతలకు

భరోసా కల్పిస్తున్న వ్యవసాయ

అధికారులు

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల పరిధిలోని కోల్వాయి (బీర్పూర్), మంగేల (కండ్లపల్లి) రైతువేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'విత్తన మేళా'ను వ్యవసా అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. రైతులు వానాకాలం పంటల్లో అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తోందని బీర్పూర్ మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ఎన్. తిరుపతి తెలిపారు . రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ మేళాలో రైతులకు ప్రస్తుత వానాకాలం సీజన్‌కు ఎంతో అనువైన వడ్లు (సన్నరకాలు), కందులు, పెసర్లు, మరియు పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. నాణ్యమైన విత్తన రకాలను ఎంపిక చేసుకోవడంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, పలువురు రైతులు తమకు అవసరమైన విత్తనాలను మేళాలో కొనుగోలు చేశారు. అనంతరం రైతులకు ఎరువుల లభ్యతను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా బుకింగ్ యాప్' పనితీరుపై వ్యవసాయ అధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. యాప్ ద్వారా ఎరువులను ఎలా బుక్ చేసుకోవాలో రైతులకు ప్రాక్టికల్‌గా వివరించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) అయ్యోరీ వినోద్, వడ్లూరి శిరీష, కోల్వాయి పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ పి. నవీన్ రావు, బీర్పూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఊరడి కొమిరెల్లి, ఏఎంసీ డైరెక్టర్ జోగిరెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు కోల్వాయి, మంగేల రైతువేదికల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మరియు మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాదకద్రవ్యాల బారిన పడకుండా పిల్లలపై

తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలిసీఐ సుధాకర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. సుధాకర్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమాసాగర్ పిలుపునిచ్చారు.జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ ,జూనియర్ కళాశాలలో మంగళవారం యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పోలీస్ అధికారులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,ఆరోగ్యపరమైన నష్టాలు,విద్యా భవిష్యత్తుపై వాటి ప్రభావం,కుటుంబ,సామాజిక జీవితంపై ఏర్పడే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. విద్యార్థి లోకం చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,మంచి స్నేహితుల సాంగత్యంలో ఉంటూ చదువుపైనే శ్రద్ధాసక్తులు నిలపాలని సూచించారు.సమాజంలో మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా,ఆ సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి బాధ్యతాయుతంగా నడుచుకోవాలని కోరారు.యువత తమ ఉన్నత లక్ష్యాల సాధనకు నిరంతరం కృషి చేస్తూ, సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని పలు సూచనలు చేశారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే కేవలం పాఠశాలలే కాకుండా,తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.వారి స్నేహితుల వర్గం,రోజువారీ కార్యకలాపాలు ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.పిల్లలు చెడు అలవాట్లు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండి వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలని పిలుపునిచ్చారు. ఈ యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో పాఠశాల,కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

జగిత్యాల వార్త



విద్యుత్ తీగలు తెగిపడి మేకపోతు మృతి

ఆదుకోవాలని రైతు వేడుకోలు

బీర్పూర్ ప్రభాత వార్త..



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం రేకులపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు తెగిపడి ఒక మేకపోతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.గ్రామ సర్పంచ్ శేఖర్ మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డెర కాలనీ సమీపంలోని వాగుసైడ్ ఏరియాలో రాత్రి వేళ వీచిన బలమైన గాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడి రోడ్డుపై పడ్డాయి. మరుసటి రోజు ఉదయం పల్లపు నరసయ్య అనే రైతు తన మేకల మందను మేత కోసం తీసుకెళ్తుండగా, మార్గమధ్యంలో తెగిపడి ఉన్న తీగను గమనించక మేకలు అటువైపు వెళ్లగా అందులో ఒక మేకపోతు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మరణించిందనీ తెలిపారు. మేకపోతు మరణించిన విషయం స్థానిక లైన్మెన్ కు తెలియపరచగాసమాచారం అందుకున్న విద్యుత్ శాఖ లైన్‌మెన్ సత్యం వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి, గాలుల తీవ్రత వల్లే తీగలు తెగిపడ్డాయని ధృవీకరించారు. మేకపోతు మరణంతో ఆర్థికంగా నష్టపోయిన పేద రైతు పల్లపు నరసయ్యను ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, తగిన పరిహారం అందించాలని సర్పంచ్ శేఖర్ కోరారు.

జగిత్యాల పట్టణానికి బైపాస్ రోడ్డు

అంతర్గాం, అంబారీపేట ల వద్ద అండర్ పాస్ లు మంజూరు

ఎంపీ అర్వింద్ ధర్మపురి కి లేఖ ద్వారా

తెలియజేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

కేంద్రమంత్రికి ధన్యవాదాలు తెలియజేసిన ఎంపీ అర్వింద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ప్రజలకు కేంద్రం మరో శుభవార్త తెలియజేసిందని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారి (ఎన్హెచ్563) అభివృద్ధి పనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఆయన పేర్కొన్నారు.అంబారిపేట్ మరియు అంతర్గాం గ్రామాల వద్ద ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం కోసం తాను కేంద్ర రహదారులు మరియు రవాణా శాఖ దృష్టికి తీసుకెళ్లిన అంశంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నుంచి అధికారిక స్పందన వచ్చినట్లు తెలిపారు.జగిత్యాల-కరీంనగర్ రహదారిని 4 లేన్లుగా విస్తరించడంతో పాటు జగిత్యాల పట్టణానికి బైపాస్ నిర్మాణ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా అంతర్గాం, అంబారీపేట గ్రామాల వద్ద అండర్ పాస్ ల నిర్మాణానికి సైతం ఆమోదం లభించిందన్నారు.ఈ పనులు పూర్తయిన అనంతరం ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.జగిత్యాల జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావడానికి నిరంతరం కృషి కొనసాగిస్తానని ఎంపీ అరవింద్ ధర్మపురి పేర్కొన్నారు. జిల్లా ప్రజల తరఫున కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



రైతు వేదికలో విత్తన మేళా



కాల్వ శ్రీరాంపూర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విత్తన మేళా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిసంధ్యఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో యూరియా బుకింగ్ విధానం ,ఎల్ నినో ప్రభావం వల్ల వేసే ఆరుతడి పంటల వివరాలను రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించామని అన్నారు అలాగేప్రభుత్వం ప్రకటించిన బోనస్ వచ్చే 7 వరికాలు మరియు నానో యూరియా నానో డిఏపి సాల్ట్ ను ప్రదర్శించారు .ఈకార్యక్రమంలో ,ఏఈఓ లు సతీష్ ఈశ్వర్ శ్రీనివాసరెడ్డి సంకీర్తన స్పందన మండల డీలరు పాల్గొన్నారు.

అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్నకొండ సాయి ఆజాద్, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు.ఆకర్షణీయమైన ప్రకటనలు, ఫీజుల రాయితీల పేరుతో విద్యార్థులను చేర్పించుకుని, అనంతరం పూర్తి ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు తెలుసుకుని తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి అంశాలపై విద్యాశాఖ అధికారులు స్పందించకుండా కళ్లుమూసుకుని చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకుని, అవసరమైతే గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరే జస్వంత్, తాడిగొప్పుల అనూప్ సాయి, ఆర్నకొండ ఆదిత్య, చాట్ల జస్వంత్, కనకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అదనపు జిల్లా న్యాయమూర్తిని కలిసిన పోలీసు అధికారులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కోట్ల లావణ్య బాల్‌రెడ్డిని పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ వ్యవస్థలో ఆమె సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రామగుండం సీఐ కృష్ణకుమార్, మంథని సీఐ బుద్ధస్వామి, తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని పోలీసు అధికారులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

100 శాతం పన్నుల వసూళ్లే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు సహకరించాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు 100 శాతం వసూలు అయ్యేలా మేయర్లు, చైర్మన్లు పూర్తి స్థాయిలో సహకరించాలని కమిషనర్ మరియు సంచాలకులు, పరిపాలన శాఖ డైరెక్టర్ (సీడీఎంఏ) డాక్టర్ టి.కె.శ్రీదేవి పిలుపునిచ్చారు. హైదరాబాద్ సోమాజిగూడలోని హోటల్ మెర్క్యూర్‌లో కమిషనర్, సంచాలకులు, పరిపాలన శాఖ ఆధ్వర్యంలో మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఒక రోజు శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీల ఆర్థిక పరిపుష్టికి, అభివృద్ధికి పన్నుల వసూళ్లు ఎంతో కీలకమని, ఇందులో ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా మున్సిపాలిటీల్లో శానిటేషన్ (పరిశుద్ధ్య) పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. అదేవిధంగా రాబోయే వనమహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ సంస్థలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ విరివిగా మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంచేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పాల్గొని, తమ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ అభివృద్ధి పనులను, పన్నుల వసూళ్ల ప్రగతిని వివరించారు. వర్షాకాలం ముందస్తు చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణపై తీసుకుంటున్న జాగ్రత్తలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిపాలన శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లాకు చెందిన మేయర్లు, చైర్మన్లు మహంకాళి స్వామి, నూగిల్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఓదెల తహసిల్దార్, ఎంపీడీవోలకు సన్మానం.



ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల నూతన తహసీల్దార్ శ్రీమతి వనజాను, ఎంపీడీవో అనిల్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించిన హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ఇదే సందర్భంలో బదిలీపై వెళ్తున్న ఓదెల ఇన్చార్జి తహసిల్దార్ ధీరజ్ కుమార్ కు ఘనంగా వీడ్కోలు పలికారు అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నూతన మండల అధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల అభివృద్ధికి వారి సేవలు ఎంతో ఉపయోగపడాలని ఆకాంక్షించారు అధికారులు కూడా ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో సమర్థవంతమైన పాలన అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసరి మహేందర్ యాదవ్, ముప్పు రాకేష్, అట్టేపల్లి రాజు, బేరం అనిల్ తదితరులు పాల్గొన్నారు



కాట్నపల్లి రైతు వేదికలో సన్న వరి విత్తనాల పంపిణీ..



సుల్తానాబాద్,ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళా, రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల కార్యక్రమాన్ని ప్రారంభించి సబ్సిడీపై రైతులకు సన్న వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్ సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1,750 కోట్ల బోనస్ నిధులు కేటాయించగా, పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.88.40 కోట్ల బోనస్ వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. సుల్తానాబాద్ మండలానికి రూ.16.12 కోట్లు, కాట్నపల్లి గ్రామానికి రూ.62.91 లక్షలు, నర్సయ్యపల్లికి రూ.25.75 లక్షలు, బొంతకుంటపల్లికి రూ.33.15 లక్షల బోనస్ అందినట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయంగా ఎంపిక చేసిన ఏడు రకాల సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ రైతులకు అదనపు ప్రయోజనాలు కల్పిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోళ్లలో రైతులకు తగిన మద్దతు ఇవ్వడం లేదని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలు, ఎగుమతి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సాంబ మసూరి (బీపీటీ), తెలంగాణ సోన, హెచ్ఎంటీ సోన, జై శ్రీరామ్, కూనారం సన్నలు (1638), వరంగల్4444 (సిద్ధి), కేఎన్ఎం7715 రకాల సన్న వడ్లను సాగు చేయాలని రైతులకు సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, గ్రామ సర్పంచ్, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిచేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

నగరంలో వివిధ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నగరంలోని అభివృద్ధి పనుల పురోగతిపై మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీలు, కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనులు పూర్తయిన వెంటనే నిర్మాణ సామగ్రి, వ్యర్థాలను తొలగించి సంబంధిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్న ఆమె, ప్రతి పనికి నిర్దేశించిన గడువును కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చే పరిస్థితి లేకుండా పనులను వేగవంతం చేయాలని అన్నారు.తగిన కారణాలు లేకుండానే పనులను జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటువంటి కాంట్రాక్టర్లకు వెంటనే నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని చెప్పారు. పనుల అమలులో నిర్లక్ష్యం, ఆలస్యం పట్ల సహనం చూపబోమని హెచ్చరించారు. నిధుల వినియోగం సమర్థవంతంగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఏఈ తేజస్విని, మనోజ్, అన్వేష్, టెక్నికల్ ఆఫీసర్ సౌమ్య, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్తో పాటు పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, పూర్తి చేయాల్సిన గడువులపై అధికారులు వివరాలు సమర్పించగా, వాటిపై కమిషనర్ దిశానిర్దేశం చేశారు. నగర అభివృద్ధికి సంబంధించి చేపట్టిన ప్రతి పని ప్రజలకు ఉపయోగపడేలా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆమె పునరుద్ఘాటించారు.

వేతన సంగ్రామానికి కౌంట్‌డౌన్

జూలై 1 నుంచి కొత్త వేతన ఒప్పందం అమలవుతుందా..?
జేబీసీసీఐ 12 ఏర్పాటుపై కేంద్రం మౌనం
సింగరేణి జేఏసీ హెచ్చరిక.. ఉద్యమాలకు సిద్ధం కార్మిక సంఘాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశ బొగ్గు పరిశ్రమలో మరో కీలక ఘట్టానికి తెరలేవబోతోంది. జూన్ 30తో 11వ జాతీయ బొగ్గు వేతన ఒప్పందం (ఎన్‌సీడబ్ల్యూఏ11) గడువు ముగియనున్న వేళ, జూలై 1 నుంచి అమలులోకి రావాల్సిన 12వ వేతన సవరణ ఒప్పందం (ఎన్‌సీడబ్ల్యూఏ12)పై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం బొగ్గు గని కార్మికుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా యాజమాన్యం ఇంకా జేబీసీసీఐ12 కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో కార్మిక సంఘాలు పోరాట పంథాను ఎంచుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి.లక్షలాది కార్మికుల భవిష్యత్తు?దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల జీవన ప్రమాణాలను నిర్ణయించేది వేతన ఒప్పందమే. ఐదేళ్లకోసారి జరిగే ఈ ప్రక్రియ ద్వారా వేతనాలతో పాటు అనేక సంక్షేమ ప్రయోజనాలు ఖరారవుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న ఒప్పందం ప్రకారం కనీస ప్రాథమిక వేతనం రూ.43,677గా ఉంది. అయితే గత ఐదేళ్లలో ద్రవ్యోల్బణం గణనీయంగా పెరగడం, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడం, విద్యా, వైద్య ఖర్చులు భారంగా మారడం వల్ల ఈసారి గణనీయమైన వేతన పెంపు తప్పనిసరి అని కార్మిక సంఘాలు వాదిస్తున్నాయి.జేబీసీసీఐ12 ఏర్పాటు చేయాలంటూ జేఏసీ డిమాండ్‌సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో బీఎంఎస్, సీఐటీయూ, టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీ తదితర సంఘాలు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నాయి. వేతన సవరణ చర్చలకు అధికారిక వేదిక అయిన జేబీసీసీఐ12 కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆలస్యం జరిగితే దేశవ్యాప్తంగా కార్మికుల్లో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాయి.వేతనాలకే కాదు.. హక్కులకూ పోరాటంఈసారి కార్మిక సంఘాల డిమాండ్లు కేవలం జీతాల పెంపుతో మాత్రమే పరిమితం కాలేదు. 11వ వేతన ఒప్పంద కాలంలో కోతకు గురైన వబ్లిక్ హాలిడేలు, ప్లేడేలు, ఇతర సెలవులను తిరిగి పునరుద్ధరించాలని పట్టుబడుతున్నాయి. కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో అమలులో ఉన్న అన్ని సౌకర్యాలను యథాతథంగా కొనసాగించాలని కోరుతున్నాయి.అదే సమయంలో కార్మికులకు సొంతింటి పథకం, మెరుగైన వైద్య సదుపాయాలు, మెడికల్ బోర్డు వ్యవస్థ బలోపేతం, పెర్క్‌ల మరియు ఎల్టీసీలపై ఆదాయపు పన్ను రద్దు వంటి అంశాలను కూడా ప్రధాన డిమాండ్ల జాబితాలో చేర్చాయి. ఉద్యోగ సమయంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను వేగవంతం చేయాలని కోరుతున్నాయి.ఉద్యమాలకు రంగం సిద్ధంకమిటీ ఏర్పాటు విషయంలో యాజమాన్యం మౌనం వీడకపోవడంతో సింగరేణి జేఏసీ ఇప్పటికే దశలవారీ ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. మొదటి దశలో గేట్ మీటింగ్‌లు, అవగాహన కార్యక్రమాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించింది. పరిస్థితి మారకపోతే సమ్మె సహా మరింత ఉధృతమైన ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు కార్మిక నాయకులు స్పష్టం చేస్తున్నారు.బొగ్గు బెల్ట్ చూపు ఢిల్లీ వైపుదేశ విద్యుత్ ఉత్పత్తికి వెన్నెముకగా నిలుస్తున్న బొగ్గు గని కార్మికులు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. జూలై 1 నాటికి 12వ వేతన ఒప్పంద ప్రక్రియ ప్రారంభమవుతుందా? లేక మరోసారి ఆలస్యమవుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం దొరికే వరకు బొగ్గు బెల్ట్‌లో ఉత్కంఠ కొనసాగనుంది. ఒకవైపు భారీ వేతనాల ఆశలు... మరోవైపు ఉద్యమాల హెచ్చరికలు... మొత్తంగా 12వ వేతన ఒప్పందం దేశ బొగ్గు పరిశ్రమలో రాబోయే రోజుల్లో అత్యంత కీలక అంశంగా మారనుంది.

మున్సిపల్ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాజకీయ అండదండల ధీమాతో మున్సిపల్ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమంగా ఇంటి నిర్మాణం చేస్తున్నారని బాధిత స్థానికుడు పూదరి హరీష్ ఆరోపించారు. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని రంగంపల్లికి చెందిన స్థానికులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా పూదరి హరీష్ మాట్లాడుతూ 11వ వార్డు రంగంపల్లిలో పూదరి లక్ష్మి, నర్సయ్య దంపతులకు ఇందిరమ్మ గృహం మంజూరు కాగా, వారు ఎలాంటి నియమాలు పాటించకుండా తమ



నివాస స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణాన్ని చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఇప్పటికే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు వచ్చి విచారణ జరిపి పనులను నిలిపివేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారుల ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా పనులు కొనసాగిస్తున్నారన్నారు. రాజకీయ అండదండలు ఉన్నాయనే ధీమాతోనే మున్సిపల్ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాత్రికి రాత్రే ఇంటి నిర్మాణ పనులు జరుపుతున్నారని హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై తాము పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, తమ స్థలాన్ని ఆక్రమించి చేస్తున్న ఈ అక్రమ ఇంటి నిర్మాణంపై విచారణ జరిపి పనులను పూర్తిగా నిలిపివేయాలని, తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

రైతు వేదికలలో విత్తన మేళా



జూలపల్లి,ప్రభాతవార్త:

మంగళవారం అబ్బాపూర్ రైతు వేదిక నందు ఉదయం 10:00 గంటలకు విత్తన మేళా కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి టి. .ప్రత్యూష తెలిపారు.ఈ కార్యక్రమంలో యూరియా బుకింగ్ విధానం ,ఎల్ నినో ప్రభావం వల్ల వేసే ఆరుతడి పంటల వివరాలను రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా వీక్షించడం జరిగిందని,అలాగేప్రభుత్వం ప్రకటించిన బోనస్ వచ్చే 7 వరికాలు మరియు నానో యూరియా నానో డిఏపి సాల్ట్స్ ను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష ,ఏఎంసి చైర్మన్ కొమ్మ పోచాలు,రైతులు బీర్ల రవి,కూసుకుంట్ల వెంకట్ రెడ్డి,బొంగోని అంజనేయులు,జి.మోహన్ రెడ్డి,చీదురు చంద్రయ్య,సిద్ధం స్వామి,కొమ్మ రాములు,కొమ్మ రవి,భూమల్ల ఐలయ్య,ఏఈఓ లు టి.రాకేష్,జి. కిరణ్మయి,డి. శ్రీవాణి, మండల డీల్లరు పాల్గొన్నారు.

రైతాంగానికి అండగా ఉంటాం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో రైతులకు అండగా ఉంటామని మండల మాజీ అధ్యక్షుడు గోపకోని సారయ్య గౌడ్ అన్నారు పెగడపల్లి పెద్ద చెరువుకు సాగునీరు నింపేందుకు రూ. 98 లక్షల నిధులను చేయించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఆయన పెగడపల్లి రైతాంగం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని పెగడపల్లి గ్రామంలో రాయపేట ఎత్తిపోతల పథకం నుంచి పైప్లైన్ ద్వారా పెగడపల్లి గ్రామ పెద్ద చెరువు సాగునీరు నింపేందుకు ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 98 లక్షలు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ఆధ్వర్యంలో మంగళవారం రైతులు, గ్రామస్తులు స్వీట్లు పంచి పెట్టి విజయ రమణారావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుస్సేన్‌మియా వాగుపై 200910లో నిర్మించిన చెక్ డ్యామ్ ద్వారా ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతోందని అన్నారు. గతంలో రాయపేట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వాయిల్ల కుంట, కొమటికుంటలు నిండేవి అని, ఇప్పుడు ఆ పైప్‌లైన్‌ను మరో కిలోమీటర్ మేర పొడిగించి పెగడపల్లి పెద్ద చెరువుకు అనుసంధానించడం ద్వారా దాదాపు 300 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ చెరువు కింద ఎక్కువ శాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని, ఈ నిర్ణయంతో వారందరికీ ఎంతో లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పట్ల కింది ప్రాంతాలైన శ్రీరాంపూర్, మొట్లపల్లి,

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ప్రోత్సహించే బాధ్యత మనందరిపై ఉందని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఎస్సై కొట్టే ప్రసాద్, సర్పంచులు జంగిలి పోచాలు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల వివరాలపై సీనియర్ జర్నలిస్టు రూపొందించిన సిడిని కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సిడిని ప్రముఖ మెజీషియన్ యాంకర్ మేజిక్ రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించగా చంద్రపాల్ ఎడిటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండారం కళాశాలలో విద్యార్థుల సంఖ్య దినదినం పెరిగిపోతుందని దీనికిగాను ఉపాధ్యాయుల విద్యాబోధన మరియు ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ ప్రోత్సాహమే అని అన్నారు. ఈ కళాశాలలో ఇప్పటికే 160 మంది నూతన విద్యార్థులు చేరినట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. అలాగే తమ తమ గ్రామాల్లోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను గుండారం కళాశాలలో చేరేలా ప్రోత్సహించే బాధ్యత ప్రతి ప్రజా నిధి పై నాయకులపై ఉందని పేర్కొన్నారు. ఈ సిడిని తాను సొంతంగా తీసి కళాశాల యొక్క విశిష్టతను ప్రజలకు వివరించేలా తీసిన జబ్బార్ ఖాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఉప సర్పంచ్ సోహెల్, గుండారం హెచ్ఎం రమణారెడ్డి, వార్డు సభ్యులు దామెర దేవయ్య, మెరుగు కుమార్, పచ్చునూరి రాజ్ కుమార్,లెక్చరర్లు జాలిగాం రమేష్, సంజీవ్, హేమచందర్, వంశీ, రూప, వసీం, వినోద, మధుసూదన్ ,చిరంజీవి, సంజీవ్,లైబ్రరీ రియల్ నగేష్, తోపాటు మల్యాల మహేష్, కమ్మ గోని అనిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిడి రూపకర్త జబ్బార్ ఖాన్ ను ఘనంగా సన్మానించారు.

ఐసిడిఎస్ సూపర్వైజర్ ను సన్మానించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎర్రవెల్లి శృతిజ ను మంగళవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు సన్మానించారు. ఇటీవల ఆమె విధుల్లో చేరగా మంగళవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ లో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎర్రవెల్లి శృతిజ మర్యాదపూర్వకంగా కలువగా ఆమె శాలువాతో సన్మానించారు. నూతన అంగన్వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ ను సర్పంచ్ కి ఆమె అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగుల సంతోష్ పాల్గొన్నారు.

మున్సిపల్ మేయర్లు, చైర్‌పర్సన్లకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం

మంథని ప్రభాతవార్త:



రాష్ట్రంలోని మున్సిపల్ మేయర్లు, చైర్‌పర్సన్ల కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ సోమాజిగూడలోని హోటల్ మెర్క్యూర్‌లో నిర్వహించగా ఈ శిక్షణలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, పట్టణ ప్రణాళిక, పారదర్శక పాలన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై మేయర్లు, చైర్‌పర్సన్లకు అవగాహన కల్పించారు. ఈ ఓరియంటేషన్‌లో రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలకు చెందిన మేయర్లు, చైర్‌పర్సన్లు పాల్గొన్నారు .

చిన్నరాతపల్లి,గంగారం గ్రామాల ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సారయ్య గౌడ్ స్పష్టం చేశారు. వర్షాలు పడి వాగులు ఉధృతంగా ప్రవహించి, నీరు వృథాగా మానేరులోకి పోయే సమయంలో మాత్రమే ఈ మోటార్లను ఆన్ చేసి చెరువులను నింపుతారని వివరించారు. ఎండాకాలంలో గానీ, నీళ్లు లేని సమయంలో గానీ మోటార్లు నడపడం సాధ్యం కాదన్నారు.

రైతుల చిరకాల కోరికను గుర్తించి నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే విజయ రమణారావుకు, సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్‌కు పెగడపల్లి గ్రామ ప్రజలు, రైతాంగం మరియు అన్ని రాజకీయ పార్టీల తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గజనవేనా సదయ్య, ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాసరెడ్డి, సుముఖం మల్లారెడ్డి, అయితే శ్రీనివాస్, నక్కల కొమురయ్య జంగా స్వామి రెడ్డి తోడి సదయ్య ఈర్ల శ్రీనివాస్ కలవల తిరుపతి వీరగోని సదయ్య గొపగోని శ్రీకాంత్ కూకట్ల నవీన్ యాదవ్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనలో తల్లిదండ్రులు సహకరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని పెద్దపల్లి డీసీ+) బి.రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, కమాన్ పూర్ ఎస్ ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జోన్ లోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జెడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో డ్రగ్స్ నిర్మూలనను ప్రతిష్మాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఈ లక్ష్యంతో ప్రత్యేకంగా డీజీ స్థాయి అధికారితో ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు స్థానిక పోలీసులు,





సర్కిల్ అధికారులు, ఏసీపీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక సమ? కేటాయిస్తున్నారని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యకు ప్రాధాన్యత ఇచ్చే పాఠశాలల నుంచే ప్రతిభావంతులైన విద్యార్థులు ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి గతంలో మండల స్థాయి టాపర్ రావడం అభినందనీయమని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి టాపర్లుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. తాము మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా, ఇతరులను కూడా వాటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇందుకోసం 100 లేదా 1908 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగంపై సమాచారం అందించి సమాజాన్ని రక్షించడంలో ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టవ్యతిరేక కార్యకలాపాల సమాచారం మీలో ఎవరు పోలీసులకు అందిస్తారని డీసీపీ ప్రశ్నించగా, విద్యార్థులందరూ చేతులు ఎత్తి డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందిస్తామని తమ మద్దతు తెలిపారు. అలాగే, కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ సోల్జర్ సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులు ఫోటోలు దిగారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి సమాజంలో అవగాహన కల్పించాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలతో విద్యావ్యవస్థ నాశనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రేవంత్ రెడ్డి విద్యార్థి వ్యతిరేక విధానాలతో విద్యావ్యవస్థ నాశనం అవుతోందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పెద్దపల్లిలో విజయవంతమైంది. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్రమైన గోసలపాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దోపిడీ రోజురోజుకు మితిమీరిపోతోందని, విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో



ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నూతన విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా తుంగలో తొక్కుతూ కార్పొరేట్ శక్తులు వ్యవహరిస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ మరియు డీఈఓ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో పొత్తు పెట్టుకుని, తెలంగాణ ప్రాంతంలో పాఠశాల విద్యను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. మొన్నటికి మొన్న ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ రాష్ట్రంలో ఉన్న 27000 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 24000 పాఠశాలలను మూసివేయడం జరుగుతుందని, కేవలం 4000 పాఠశాలలను మాత్రమే నడుపుతామని చెప్పడం అత్యంత దారుణమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం ద్వారా పేద, మధ్యతరగతి, దళిత, బహుజన, గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్యకు పూర్తిగా దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో మరియు వారి భవిష్యత్తుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా చెలగాటమాడుతోందని దుయ్యబట్టారు. కేవలం కార్పొరేట్ పాఠశాలలకు మాత్రమే ఆర్థికంగా మద్దతు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తాము తీవ్రంగా హెచ్చరిస్తున్నామని, ఇప్పటికైనా విద్యావ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు. వెంటనే విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని, అదేవిధంగా దేశవ్యాప్తంగా అమలులో ఉన్న ఎన్ ఈ పీ 2020 ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ అజయ్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, జోనల్ ఇంచార్జ్ గణేష్, జశ్వంత్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

జెన్కో సీఎండీ ని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు...

అంతర్గాం, ప్రభాత వార్త :

రామగుండం పట్టణం లోని బి థర్మల్ విద్యుత్ కేంద్రం స్థలంలో నూతనంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ను ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠా గూర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మంగళవారం ప్లాంట్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జెన్కో సీఎండీ హరీష్ రావు లను కలిశారు. ఈ సందర్భంగా విద్యుత్ కేంద్రం ఏర్పాటు కోసం ఇక్కడ అనుకూలంగా ఉన్న పరిస్థితులను అధికారులకు వివరించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం లో బొగ్గు, నీరు స్థలం అందుబాటులో ఉన్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా విద్యుత్ కేంద్రం ఏర్పాటు కు చర్యలు చేపట్టి ఈ ప్రాంత నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.గత ఏడాది క్రితం స్థానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రత్యేక చోరువతో ప్రభుత్వ పెద్దలు విద్యుత్ కేంద్రం ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ధరమిలా ఉన్నతా ధికారులుగా మీరు కూడా ప్రభుత్వానికి అనుకూల నివేదిక అందజేయాలని విన్నవించారు. అనంతరం విద్యుత్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎండీ హరీష్ రావు లు కాంగ్రెస్ శ్రేణులతో మాట్లాడుతూ



విద్యుత్ కేంద్రం ఏర్పాటు పై సా నుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. కార్యక్రమం లో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దీటి బాలరాజు, కార్పొరేటర్ ఇసంపల్లి అంజులు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇఫ్తేకార్ అహ్మద్, నాయకులు ఈదునూరి హరి ప్రసాద్,మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్,సలీం బేగ్, తాజోద్దీన్,తదితరులు పాల్గొన్నారు..

పెద్దపల్లి వార్త

ఆరోగ్య సేవలకు స్టార్ హెల్త్ చేయూత
కరీంనగర్‌లో ఆరోగ్య సేవ కేంద్రం ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆరోగ్యమే మహాభాగ్యమనే నినాదంతో దేశవ్యాప్తంగా ఆరోగ్య బీమా రంగంలో విశేష సేవలు అందిస్తున్న స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ, తమ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో నూతనంగా ఆరోగ్య సేవ కేంద్రంను ప్రారంభించింది.ఈ కేంద్రం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కేంద్రంలో అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలు, నర్సింగ్ సేవలు, రక్తపోటు, షుగర్, ఇతర ప్రాణాధారాల పరీక్షలు, శరీర కొలతలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించారు.సాధారణ ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల స్టార్ హెల్త్ బిజినెస్ హెడ్ కేబీబీ శ్రీనివాస్, వరంగల్‌కరీంనగర్ జోన్ సీనియర్ రీజినల్ హెడ్ సురేష్, కరీంనగర్ జోన్ సీనియర్ ఏరియా మేనేజర్ గోపు కుమార్, కరీంనగర్ బ్రాంచ్ కార్యాలయ ఏడీఎంలు కాదర్ల శ్రీనివాస్, మాదాసు సాగర్, ఆరోగ్య సేవ కేంద్రం వైద్యుడు డాక్టర్ శశాంక్, సేల్స్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.స్టార్ హెల్త్ పాలసీదారులు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని గోదావరిఖని ఏరియా సేల్స్ మేనేజర్ గాజె సతీష్ విజ్ఞప్తి చేశారు.

వెన్నంపల్లిలో ప్రభుత్వ భూముల సర్వే త్వరగా పూర్తి చేయాలి



కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవా

మ్తండలంలోని వెన్నంపల్లి గ్రామ ప్రభుత్వ భూముల సర్వేను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలు జారీ చేశారు మంగళవారం మండల కేంద్రంలోనితహసీల్దార్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు అనంతరం , తహసీల్దార్ తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇదివరకు ఇచ్చిన ప్రభుత్వ స్థలాలకు పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని తెలిపారు. పెద్దంపేట గ్రామంలో గోదాం నిర్మాణం కోసం గుర్తించిన 10 ఎకరాల భూమికి సంబంధించిన ప్రక్రియను త్వరగా పూర్తి చేసి భూమిని ఖరారు చేయాలని అధికారులనుఆదేశించారు.మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మంజూరైన సీసీ రోడ్ల పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని, అందుబాటులో ఉన్న నరేగా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, నరేగా పనులకు సంబంధించిన బిల్లులు త్వరలోనే విడుదల కానున్న నేపథ్యంలో పనులను వేగవంతం చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకుసూచించారు.ఈ పర్యటనలో స్థానిక తహసీల్దార్ డా.రాముడు , , ఇంచార్జ్ ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎల్నినో దెబ్బకు..... ఖరీఫ్ కతం

రుతుపవనాలను లాక్కెళ్ళిన ఎల్ నినో

రుతుపవనాల ఆశతో భారీగా

విత్తుపెట్టిన రైతాంగం

చినుకైనా కనుచూపుమేరల

లేకపోవడం దారుణం

కారు మబ్బులకై రైతన్న ఎదురుచూపే

తప్పా.... వర్షం జాడ లేని దుస్థితి

కౌలుదారుల పరిస్థితి అత్యంత

దారుణం దుక్కులు దున్ని

దిగాలు పడుతున్న రైతన్న

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతన్నకు అన్నం పెట్టే ఖరీఫ్ సీజన్ కాస్త ఎల్ నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్ కాస్త ఖతం అయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే గంపెడు ఆశలతో రుతుపవనాలపై ఎంతో ఆశపెట్టుకొని రైతాంగం దుక్కులు దున్నడం మొదలు పెట్టారు. కానీ చుక్క వర్షపు నీరు పడకపోవడంతో పెట్టిన విత్తు మొలకెత్తే పరిస్థితి లేకపోవడంతో, విత్తు పెట్టడానికి పెట్టిన పెట్టుబడి కాలం మింగేయడంతో ఖరీఫ్ సీజన్లో రైతన్న దిగాలు పడుతున్నారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువగా రైతులు పత్తి పంట వైపు మొగ్గు చూపుతుంటారు. ఇప్పటికే పాలు ప్రాంతాల్లో రైతులు దుక్కులు దున్ని విత్తును కూడా పెట్టారు. వర్షం జాడ లేకపోవడంతో పెట్టిన విత్తనాలు ఇక మట్టిపాలే అన్న చందంగా రైతన్న పరిస్థితి తయారయింది. ఇక కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరమే. కౌలు రైతులు ఎంతో వ్యయాన్ని భరించి భూములను కౌలుకు తీసుకుంటే ఈరోజు మీతో మొలకెత్తడం అటుఎరుగు ఇక పంట పండేది ఆ దేవుడికి తెలుసు అంటూ కౌలు రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే రైతులు ఎకరాకు మొక్కజొన్నకు 20వేల రూపాయల పెట్టుబడులు పెట్టగా, ఎకరా పత్తి పంటకు 20వేల పెట్టుబడి పెట్టి ఉన్నారు. గా తేడాది వర్షాలు ముందుగా పడ్డాయని రైతాంగం ఈ సీజన్లో సైతం ముందుగా విత్తనాలు నాటారు. ఈ పరిస్థితుల్లో రైతాంగం పంటల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. చొప్పదండి మండలంలో మంగళపల్లి గ్రామానికి చెందిన చందా మొండయ్య మూడెకరాల పత్తి విత్తనాలు పెట్టి వర్షాల కోసం ఎదురు చూస్తున్నాడు. గాండ్ల లక్ష్మణ్ అనే రైతు రెండు ఎకరాల పత్తి, నాలుగు ఎకరాల మొక్కజొన్న పంటలకై సిద్ధమై పత్తి ఎకరానికి 10 నుంచి 20 వేల పెట్టుబడి పెట్టడంతోపాటు మొక్కజొన్న పంటకు కూడా 20000 పెట్టుబడి ఎకరాకు పెట్టాడు. గత సంవత్సరం కూడా వర్షాలు పడతాయని ముందే విత్తనాలు నాటారు. ప్రస్తుతం రైతాంగమంతా వర్షాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల నేడు రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. వర్షాలు పడితేనే రైతులకు రెండు పంటలు పండించే అవకాశం ఉంటుంది. కానీ ఖరీఫ్ సీజన్కే నైరుతి రుతుపవనాలు దిక్కు లేకపోతే ఇక రబీ సీజన్ కు ఈశాన్య రుతుపవనాలు పరిస్థితి ఏమిటని రైతాంగం భయాన్ని వ్యక్తం చేస్తుంది. వర్షాలు పడిన వ్యక్తి పెట్టే సమయం మొలకెత్తే సమయం అయిపోవడంతో ఒకవేళ వర్షాలు పడి విత్తు మొలకెత్తిన అవి దక్కవని ఇక నష్టపోవడమే తప్ప రైతుకు మేలు చేకూరే అవకాశం లేదంటూ రైతులు తల్లడిల్లుతున్నారు.

ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

కొండగట్టులోఅంజన్నను దర్శించుకున్న

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మల్యాల /ప్రభాతవార్త



రాష్ట్రంలో ఆలయా అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస అన్నారు, మంగళవారం ఆయమల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చకులు ప్రభుత్వ విప్ రాక సందర్భంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ఆలయంలో శ్రీ స్వామివార్ల దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందించగా, అనంతరం భేతాళ స్వామి ఆలయంలో కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని చెప్పారు. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతేకాకుండా తెలంగాణలో ప్రభుత్వం ఎలాంటి ఆటంకాలు లేకుండా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని, వర్షాలు సమృద్ధిగా పడి రైతులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని కొండగట్టు అంజన్నను ప్రార్థించినట్లు తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు ప్రముఖ ఆలయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.అలాగే స్థానిక ఎమ్మెల్యేల సూచనల మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షి స్తున్నారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువుల సలహాలు, సూచనలతో ఆలయాల అభివృద్ధి చేపడుతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ,

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



అనారోగ్యంతో, ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 107 మంది లబ్ధిదారులకు రూ. 29,000,00/ ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సాయం మంజూరు అయింది. మంగళవారం గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ పంపిణీ చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల కంటే రెట్టింపు చెక్కులను కేవలం రెండేళ్లలోనే పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముద్దం నగేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్, రొమాల రమేష్,రాచమల్ల భాస్కర్,దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనకయ్య, సర్పంచ్ లు రామిడి రాజిరెడ్డి, రాచమల్ల రవి,వేముల భాస్కర్,బీర్ల ఆనంద్, రేండ్ల శ్రీనివాస్,బాసనవేని శ్రీనివాస్,చిందం ఆంజనేయులు,బారాజు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, సాగి అజయ్ రావు,కడారి కనకయ్య,ఆరే రాజశేఖర్,కోలేపాక మల్లేశం,గుండవేని తిరుపతి,దికొండ మధు, అనంతరావు, గుజ్జుల బాపు రెడ్డి, ,కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.రామడుగు గ్రామ సర్పంచ్ మొయిజ్, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, వార్డు సభ్యులతో పాటు వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం కరీంనగర్ లోని తన కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు కార్యకర్తలకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దని, ప్రతి ఇంటిలో పెద్ద కొడుకుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.

చొప్పదండి వార్త

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కృషి చేసిన మహానుభావులు ముఖర్జీ

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులైన డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత కోసం ఆయన చేసిన త్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆదాయసాధనకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు సంకల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, 13వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్, జిల్లా బీజేపీ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సంగ నరేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికల రమాదేవి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కల్లెం మనీష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అర్దవెల్లి శ్రీనివాస్, ఎగుర్ల అంజయ్య, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు సంకల్పించారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ పుల్లా కార్తీక్

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంను మంగళవారం రాష్ట్ర హైకోర్టు జస్టిస్ పుల్లా కార్తీక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగాఆలయానికి చేరుకున్న జస్టిస్ పుల్లా కార్తీక్‌కు ఆలయ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో స్వస్తి వేద మంత్రాలతో స్వాగతం పలికి, స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు. అనంతరం ఆయన శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దర్శనం అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను జస్టిస్ పుల్లా కార్తీక్‌కు అందజేశారు. ఆలయ ఈవో అంజన రెడ్డి , మల్యాల ఎస్ఐ సందీప్ తోపాటు అధికారులు పాల్గొన్నారు,

వరి ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉంది

రాజన్న సిరిసిల్ల మాజీ జెడ్పి చైర్ పర్సన్ అరువరి ధాన్యం కుంభకోణం పై వేములవాడ లో మీడియా సమావేశం నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాతవా

సిరిసిల్లలో జరిగిన వరి ధాన్యం కొనుగోలు లో జరిగిన కుంభకోణంలో కాంగ్రెస్ నాయకుల పాత్ర ఉన్నదని సిరిసిల్ల మాజీ జెడ్పి చైర్పర్సన్ న్యాల కొండ అరుణ ఆరోపించారు వేములవాడ పట్టణంలోని చల్మెడ లక్ష్మీనర్సింహారావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో వెలుగుచూసిన ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉందని , ఇప్పటివరకు బయటపడింది రవ్వంత మాత్రమేనని, లోతైన విచారణ జరిపితే భారీ స్థాయిలో అవినీతి గుట్టలు బయటపడతాయని అన్నారు. రుద్రంగి గ్రామానికి చెందిన గడ్డం స్వామి అలియాస్ నర్సా రెడ్డి నకిలీ ట్రాక్ షీట్లతో ధాన్యం విక్రయించినట్లు పోలీసులే నిర్ధారించారని పేర్కొన్నారు. అలాగే మలకపేట శ్రీనివాస్, గడ్డం స్వామి కాంగ్రెస్ అనుచరులేనని ఫోటోలు, ఆధారాలతో నిరూపించామని తెలిపారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు



చేయడంలో నిర్లక్ష్యం చూపిన ప్రభుత్వం, కోట్ల రూపాయల కుంభకోణాలకు మాత్రం అవకాశాలు కల్పించిందని విమర్శించారు. ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వెనుక కూడా అనుమానాలు ఉన్నాయని, మొత్తం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్లు జలగం కిషన్ రావు, రామ్మోహన్ రావు, తిప్పని శ్రీనివాస్, రామతీర్థపు రాజు, గడ్డం హన్మండ్లు, గోసుకుల రవి, డప్పుల అశోక్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేశ్, మండల నాయకులు జంకె శ్రీనివాస్ రెడ్డి, పసుల అంజి, సర్పంచ్ శరత్, అరవింద్, ఉపసర్పంచ్ బాబు, నాయకులు మహేందర్, జవ్వాజి దేవయ్య, సుంకపాక రాజు, కనకయ్య, మంత సందీప్, జంగిటి సంజీవ్, ప్రేమ్ చారి, దేవరాజు, అశోక్, పబ్బ మహేష్, నాగుల రాము, దమ్మ భాస్కర్, మిరియాల సంతోష్, అల్లాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు వైఫల్యం

రైతులకు శాపంబీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవ

క్యోనరావుపేటలో రైతు సమస్యలపై రాస్తారోకో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ సర్కారు వైఫల్యం రైతులకు శాపంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. రాజన్నసిరిసిల్ల కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ చౌరస్తా వద్ద ప్రధాన రోడ్డుపై బైఠాయించి రైతు సమస్యలపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు సాగు, త్రాగు నీరందించేందుకు 24గంటలు నిరంతరం కరెంటు అందించారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలయ్యాయని మండిపడ్డారు. కనీసం రైతులకు సరిపడ కరెంటు ఇవ్వకపోవడం, వ్యవసాయంపై అవగాహన లేక, మూడు గంటల కరెంటు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎనకటి రోజులు వచ్చాయని, దీంతో రాత్రి సమయాల్లో కరెంటు బాటపట్టారని అష్టకష్టాలు పడుతున్నారన్నారు. అంతేకాకుండా రైతుల సాగుకు సరిపడ యూరియా ఇవ్వకపోవడం, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి యాప్‌ను తీసుకువచ్చి రైతులను ఆరిగోస పెడుతుందన్నారు. కరెంటు, ఎరువులు, రైతు బంధు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైన ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించి 24గంటల నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. వడ్ల కుంభకోణంలో దోషులను శిక్షించాలి జిల్లాలో వడ్ల కుంభకోణంలో దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మల్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శ్రీనివాస్ వడ్ల దొంగతనంలో దొరికపోయి, రిమాండ్ కాగానే తమ కార్యకర్త కాదంటూ కాంగ్రెస్ నాయకులు బుకయించడం, వెంటనే ప్రెస్మీట్ పెట్టడం సిగ్గుచేటన్నారు. కుంభకోణంలో తప్పుచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రభుత్వ విప్ అండగా ఉండడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రైతుల కష్టాన్ని దోచుకున్న వారిని వెనుకేసుకురావడం సరికాదన్నారు. వెంటనే వడ్ల దొంగతనం చేసిన వారిని కఠినంగా శిక్షించడంతో పాటు రైతులకు నష్టపోకుండా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సెస్ వైస్చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచ్‌లు కుంటెల్లి నాగరాజు, మల్లేశంయాదవ్, వేంకటేష్‌గౌడ్, నేతలు మంతెన సంతోష్, దొంతరవేణి శ్రీనివాస్, అనుపాటి భూంరెడ్డి, రమణారెడ్డి, సుమన్, మహేష్‌యాదవ్, మధు, శివ, ఉపసర్పంచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి / ప్రభాతవార్త

రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు,మంగళవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విత్తనమేళ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రైతులతో మాట్లాడారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన విత్తనాల స్టాల్స్ ను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం, భూసార పరీక్షల ఆధారంగా పంటల సాగుపై అవగాహన కల్పించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే విత్తనమేల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు...అందుకే రైతు ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అని పేర్కొన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల స్ఫూర్తితో ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతుల అభ్యున్నతికి చర్యలు తీసుకుంటోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏకకాలంలో 76 వేల కోట్లు రుణాలను మాఫీ చేశారని మళ్లీ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సర్కార్ 25 లక్షల రైతు కుటుంబాలకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు, ప్రజా ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీలు, వివిధ రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన చరిత్ర తెలంగాణకే దక్కిందని ఆయన అన్నారు. రైతులు పండించిన తొమ్మిది రకాల సన్నాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, సన్న రకాల వరి సాగు వైపు రైతులు ముందుకు రావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి, రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తోందని తెలిపారు. చందుర్తి మండల పరిధిలో సుమారు 12 వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని , రైతులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి, నేల స్వభావానికి అనుగుణంగా పంటల ఎంపిక, ఎరువుల వినియోగం, సాగు పద్ధతులపై రైతులకు మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు. రైతు వేదికల ద్వారా ఏడు రకాల సన్న వరి వంగడాలు, చిరుధాన్యాలు, ఇతర పంటల సాగు విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా నేల ఆరోగ్యం, మార్కెట్ డిమాండ్, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. గత ఏడాది జిల్లాలో 1 లక్ష 80 వేల ఎకరాల్లో వరి సాగు జరగగా, ఈ ఏడాది 1 లక్ష 92 వేల ఎకరాలకు వరి సాగు విస్తరించిందని విప్ తెలిపారు.ు. రైతుల ఉత్పత్తికి భరోసా కల్పించేల రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణకు చర్యలు తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పేరుతో ఇతర వ్యవసాయ సబ్సిడీలు, పనిముట్ల పంపిణీ తగ్గిపోయిందని ఆరోపించారు.. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక, లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని విప్ ఆది శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ సంచాలకులు ప్రదీప్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం తాసిల్దార్ భూపతి, వ్యవసాయ అధికారి దుర్గారాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొట్టే ప్రభాకర్ నాయకులు చింతపంటి రామస్వామి, ఇందూరి మధు, బాణాల రవీందర్ రెడ్డి, సంతపూరి బాలు, గస్కంటి ప్రభాకర్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

వేములవాడ వార్త

తహసిల్దార్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు సృష్టించిన ఇద్దరి అరెస్ట్

వివరాలు వెల్లడించిన సిఐ రవీందర్

చందుర్తి / ప్రభాతవార్త



తప్పుడు పత్రాలు సృష్టించి ఏకంగా తహసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు,, వివరాలను సీఐ, రవీందర్ వెల్లడించారు, చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఉమ్మడి ఇల్లును తనపై రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తితో పాటు సహకరించిన మరో వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.సనుగుల గ్రామానికి చెందిన పులి శ్రీకాంత్ తన తండ్రి పేరిట ఉన్న ఇంటిని తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సోదరుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగ ఉద్దేశపూర్వకంగా తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్న శ్రీకాంత్ అతనికి సహకరించిన ప్లానర్ వేములవాడ రూరల్ మండలం నమిలిగుండపల్లికి చెందిన కల్లేపల్లి శేఖర్ (ఫీల్డ్ అసిస్టెంట్) లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.కాగా ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో వేములవాడ రూరల్ మండలంలోని ఓ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి పాత్ర ఉందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎట్టకేలకు నకిలీ ధృవపత్రాలు, తాసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కేసును చేదించారు.

వేములవాడ చేనేత సహకార సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన నాగుల సత్యనారాయణకు సన్మానం



వేములవాడ టౌన్ ప్రభాతవార్త

వేములవాడ చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైన నాగుల సత్యనారాయణ ను వేములవాడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. వేములవాడ సహకార సంఘం అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రాంపల్లి వెంకటరమణ , శాశ్వత గౌరవ అధ్యక్షులు తాటికొండ రాజయ్య, అవధూత రజనీకాంత్, ఉపాధ్యక్షులు కొక్కుల శ్రీనివాస్ ,నాగుల విష్ణు, కొండబత్తిని సత్యం, కోనమ్మ గారి రాము, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

అమ్మను మరిపిస్తున్న అంగన్వాడీ టీచర్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న 16వ సెంటర్

మంథని ప్రభాతవార్త:





తల్లిదండ్రుల చేతిలో అల్లారు ముద్దుగా ఆడుకోవలసిన వయసులోనే అంగన్వాడి కేంద్రాలకు తీసుకు వస్తున్న చిన్నారులకు అమ్మగా ఉంటూ వారికి ఆలనా పాలన చూస్తూ గోరుముద్దలు తినిపిస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న అంగన్వాడీ టీచర్ రాజమణి. మంథని పట్టణంలోని 16వ అంగన్వాడి సెంటర్ టీచర్ రాజమణి తన కేంద్రం పరిధిలోని చిన్నారులను ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులను ఇంటింటికి వెళ్లి అంగన్వాడి పాఠశాలకు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్నారు. అంగన్వాడి పాఠశాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో పాటు ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని అందిస్తూ మరికొంతమంది చిన్నారులకు గోరుముద్దల సైతం తినిపిస్తూ అమ్మను మరిపించేలా అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పద్మశాలి నగర్ లో ఉన్న ఈ అంగన్వాడి కేంద్రం లో 50 మంది విద్యార్థులు ఉన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అమ్మబాట అంగన్వాడి పాట ద్వారా మరి కొంతమంది చిన్నారులను పాఠశాలలో చేర్పించుకున్నారు. వీరిలో ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు 13 మంది, బాలింతలు ఐదు గురు 7 నెలల నుండి 3 సంవత్సరాల వయసు కలిగిన చిన్నారులు 21 మంది ఉన్నారు. వీరందరికీ క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్య విషయంలో సైతం ప్రత్యేక చోరో చూపుతూ ఎత్తు బరువును కొలుస్తూ ఎత్తుకు తగ్గ బరువు లేని వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. అంగన్వాడీ పాఠశాలకు వచ్చే చిన్నారులకు ప్రతిరోజు కోడి గుడ్డుతో పాటు 200 ఎం ఎల్ పాలు, అన్నం అందిస్తున్నారు అదేవిధంగా ప్రతి బుధవారం ఎగ్ బిర్యానీ అందిస్తున్నారు. పాఠశాలకు వచ్చే ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా ఆవుతున్న మూడు పుస్తకాలను అర్థమయ్యేలా ఆటపాటలతో అంగన్వాడి టీచర్ రాజమణి విద్యార్థులకు వివరిస్తున్నారు. ఈ అంగన్వాడి కేంద్రం లో నెలలో చేయాల్సిన కార్యక్రమాలు విద్యార్థులకు చెప్పాల్సిన పాఠ్యాంశాలు ఆటపాటలు మొదలైనవి ఆట వస్తువులు చార్టుల ద్వారా అందంగా ముస్తాబు చేశారు. అంగన్వాడి కేంద్రాన్ని ప్రతి వారం లో ఒకసారి విజిట్ చేయాల్సిన సూపర్వైజర్ నెలలో ఒకరోజు మాత్రమే ఈ పాఠశాలను సందర్శిస్తున్నారు. అయినను అంగన్వాడి టీచర్ పాఠశాలకు వచ్చే చిన్నారులకు ఎలాంటి లోటు లేకుండా సొంత పిల్లలగా చూసుకుంటున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రాజమణి మాట్లాడుతూ తమ పాఠశాలకు ప్రభుత్వ భవనం లేకపోవడంతో అద్దె భవనంలోనే ఉండాల్సి వస్తుందని అదే విధంగా ఆయా పోస్ట్ ఖాళీగా ఉందని దీనితో ఆయాను తామే ప్రైవేటుగా ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. సిలిండర్ డబ్బులు రెగ్యులర్గా రాకపోవడంతో తామే కట్టుకుంటున్నామని తెలిపారు. అంగన్వాడి సెంటర్ పరిధిలోని ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులను ఇంటింటికి వెళ్లి పాఠశాలకు తీసుకువస్తే ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పాఠశాలకు ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులను పంపించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని విద్యార్థులకు చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, క్రమం తప్పకుండా అందిస్తున్నామని ఆమె తెలిపారు. తనకు పట్టణంలోని 8వ సెంటర్ ఇన్చార్జి బాధ్యతలను అధికారులు అప్పగించడంతో అక్కడ ఉన్న 30 మంది చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు వారికి కావాల్సిన మౌలిక వసతులు చూస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం ద్వారా అన్ని రకాలుగా అంగన్వాడి కేంద్రాలకు సహాయ సహకారాలు అందుతున్నాయని అంగన్వాడి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇదిలా ఉండగా మంథని పట్టణంలోని 16వ సెంటర్ అంగన్వాడి కేంద్రం పట్టణం లోని అంగన్వాడి పాఠశాలల కన్నా మెరుగ్గా ఉందని ఇక్కడ పనిచేస్తున్న టీచర్ రాజమణి విధి నిర్వహణలో అంకితభావంతో ఉంటుందని పాఠశాల నిర్వహణలో సైతం చురుగ్గా పనిచేస్తుందని ఈ సెంటర్ లాగానే పట్టణంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు ఉండాలని మంథని సిడిపిఓ పుష్పలత అన్నారు.

సన్నరకం వరి ధాన్యాల సాగుపై విత్తన లభ్యతపై రైతులకు అవగాహన

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండల రత్నాపూర్ రైతు వేదికలలో మంగళవారం విత్తనమేల కార్యక్రమం నిర్వహించగా రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల ప్రదర్శన నిర్వహించి ప్రభుత్వం ప్రకటించినటువంటి ఏడు సన్న రకం వరి ధాన్యాలు సాగుపై విత్తన లభ్యతపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వరిలో ప్రాధాన్యత గల వరి వంగడాలైన బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 7715, కేఎన్ఎమ్ 1638, జై శ్రీరామ్, హెచ్ఎంటి సోనా వంటి వంగడాలను ప్రదర్శించారు. అదేవిధంగా పప్పు దినుసుల పంటలైన పెసర, కంది నూనె పంటలైన నువ్వు వంగడాలను స్టాలలో ప్రదర్శించి రైతుల అమ్మకానికి ఉంచారు. ఈ సందర్భంగా విత్తనమేలాకు హాజరైన రైతులు వరి వంగడాల గురించి తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు నానో ఎరువుల యజమాన్యం నానో యూరియా నానో డిఏపి, ట్రైకోడెర్మా ,పి ఎస్ బి,వంటి ఎరువులపై రైతులకు అవగాహన కల్పించి అమ్మకాలు చేపట్టారు. ఉద్యానవన పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రణీత్ కుమార్ హాజరై ఉద్యానవన పాలిటెక్నిక్ సంబంధించి బోకేలు తయారు చేయడం, కీ చైన్స్, మరియు పాలిటెక్నిక్ లో ప్రవేశాల గురించి తెలిపారు. ఈ విత్తన మేళాలో సర్పంచ్ లు పల్లె ప్రతిమ పివి రావు, చిందం మహేష్ , ముసుకుల నరేందర్ రెడ్డి, వీరగోని రమాదేవి శ్రీనివాస్, ఏఈవోలు అరవిందు మోనిక, రమేష్, మరియు మండలంలోని విత్తనాల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

మంథని వార్త



బోనస్ ఇచ్చే సన్న రకాల వరి విత్తనాలనే వాడండి

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం రైతులకు బోనస్ అందించే సన్న రకం విత్తనాలను మాత్రమే రైతులు ఉ వ యో గిం చా లని మంథని వ్యవసాయ అధికారి డాక్టర్ సవ్య తెలిపారు. మంగళవారం మంథని మండలం సూరయ్యపల్లి రైతువేదికలో విత్తనమేల కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనస్ వచ్చే ఏడు (7) రకాల సన్నపు విత్తనాలను గురించి వివరించారు. ఈ సారి ప్రభుత్వం సూచించిన సన్నరకాలకే ప్రభుత్వం బోనస్ ఇస్తుంది అని తెలిపారు. బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కే ఎన్ ఎం 1638, జై శ్రీరామ్, హెచ్ఎంటి సోనా, డబ్ల్యూ జి ఎల్ 44 కె ఎన్ ఎం 7715 సన్న రకం విత్తనాలను ఉపయోగించాలని సూచించారు. వీటితో పాటు యూరియా అప్ శనివారం నుండి జిల్లాలో రైతులకు అందుబాటులో ఉందన్నారు. అందరూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొబైల్ నెంబర్ అప్డేషన్ కోసం సంబంధిత విస్తరణ అధికారులు నీ సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు, విస్తరణ అధికారులు, ప్రత్యుష, రైతులు డీలర్లు పాల్గొన్నారు.

28న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

మంథని ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ కావటి సతీష్ పేర్కొన్నారు. మంగళవారం ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈనెల 28 న హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యమకారులంత పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీ ఏర్పరచినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సువర్ణ సులోచన లు మాట్లాడుతూ ఉద్యమకారులకు సత్వర న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తోకల మల్లేష్, మిరాల రామ్ రెడ్డి, ముస్కే ఈశ్వరమ్మ, సాధుల శ్రీను, చిదురాల మధుకర్ రెడ్డి, ఎస్.కె ముబీబ్, కోరవేణ కుమార్, ఏటా రవి, రామడుగు మారుతి, కాసిపేట మల్లేష్, ముత్తినేని నరేష్, దాడి శ్రీనివాస్, పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దాం .యాంటీ డ్రగ్ సోల్జర్స్గా ముందుకు రండి

రామగిరి ప్రభాతవార్త





డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే బాధ్యత మనందరిపై ఉందని అలాగే యువత డ్రగ్స్ కు బానిస కావద్దని డీసీపీ బి ,రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, కమాన్పూర్ ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జోన్లోని కమాన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో డ్రగ్స్ నిర్మూలనను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఈ లక్ష్యంతో ప్రత్యేకంగా డీజీ స్థాయి అధికారితో "ఈగల్" విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు స్థానిక పోలీసులు, సర్కిల్ అధికారులు, ఏసీపీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక సమయం కేటాయిస్తున్నారని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యకు ప్రాధాన్యత ఇచ్చే పాఠశాలల నుంచే ప్రతిభావంతులైన విద్యార్థులు ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి గతంలో మండల స్థాయి టాపర్ రావడం అభినందనీయమని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి టాపర్లుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. తాము మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమేకాకుండా, ఇతరులను కూడా వాటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలనిసూచించారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇందుకోసం 100 లేదా 1908 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగంపై సమాచారం అందించి సమాజాన్ని రక్షించడంలో ప్రతి విద్యార్థి "యాంటీ డ్రగ్ సోల్జర్"గా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టవ్యతిరేక కార్యకలాపాల సమాచారం మీలో ఎవరు పోలీసులకు అందిస్తారని డీసీపీ ప్రశ్నించగా, విద్యార్థులందరూ చేతులు ఎత్తి డ్రగ్స్కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందిస్తామని తమ మద్దతు తెలిపారు. అలాగే, కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఖియాంటీ డ్రగ్ సోల్జర్ఖి సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులు ఫోటోలు దిగారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఖియాంటీ డ్రగ్ సోల్జర్ఖిగా మారి సమాజంలో అవగాహన కల్పించాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని డీసీపీ బి.రామ్ రెడ్డి, ఏసీపీ ఎం.రమేష్ పిలుపునిచ్చారు.

మంత్రి ప్రత్యేక చొరవతో అబ్బాపూర్‌కు బస్సు సౌకర్యం15 ఏళ్ల నిరీక్షణకు తెర

. గ్రామంలో బస్సు సర్వీసు ప్రారంభంకృతజ్ఞతలు తెలిపిన మహిళలు, గ్రామస్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామ ప్రజల 15 ఏళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. గ్రామానికి దీర్ఘకాలంగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి వెళ్లగా, ఆయన ప్రత్యేక చొరవతో సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ ప్రజల రాకపోకలు, విద్యార్థులు, రైతులు, వృద్ధులు పడుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న మంత్రి, సంబంధిత అధికారులతో మాట్లాడి అబ్బాపూర్ గ్రామానికి బస్సు సర్వీసు మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో నూతన బస్సు సర్వీసును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల నుంచి ప్రారంభమయ్యే ఈ బస్సు చిల్వాకోడూర్, అబ్బాపూర్ మీదుగా వెల్గటూర్ వరకు నడుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామానికి బస్సు రాకతో స్థానికుల్లో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన రవాణా



సమస్య పరిష్కారమవడంతో మహిళలు, గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికను మంత్రి ప్రారంభించారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా మూతపడిన పాఠశాలను పునరుద్ధరించి తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన మంత్రి, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా గ్రామస్తులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిట్యాల సౌందర్య సురేష్, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, మాజీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, అబ్బాపూర్ ఉప సర్పంచ్ చెవుల తిరుపతి, మండల యూత్ అధ్యక్షుడు పురంశెట్టి గౌతమ్, మండల విద్యాధికారి చెరుకు రాజన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సన్న రకాల వడ్లు సాగు చేయండిరైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్తో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున వరి ధాన్యం, మొక్కజొన్న దిగుబడి వచ్చిందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రికార్డు స్థాయిలో ధాన్యం, మక్కల కొనుగోళ్లు చేపట్టారని తెలిపారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన చెల్లింపులను నాలుగు నుంచి ఐదు రోజులలోపే రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రానున్న వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల విత్తనాలనే రైతులు సాగు చేయాలని ఆయన కోరారు. మార్కెట్ అవసరాలు, రైతులకు లభించే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సన్న రకాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.అదేవిధంగా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల తొలగింపు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో ఐకేపీ సెంటర్‌తో పాటు గ్రౌండ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చినట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిన సీసీ రోడ్లు, సంఘ భవనాల నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, గతంలో రైతులు పెద్ద ఎత్తున యూరియాను నిల్వ చేసుకునే పరిస్థితులు



ఉండేవని, అయితే ప్రస్తుతం కొత్తగా తీసుకువచ్చిన యాప్ ద్వారా ఎరువుల పంపిణీ, వినియోగంపై పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధిక మొత్తంలో యూరియా వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. మార్కెట్లో దొడ్డు రకాల ధాన్యానికి డిమాండ్ తగ్గిందని, సన్న వడ్ల సాగు రైతులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏడు రకాల విత్తనాలనే సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి కరుణ , మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ ఛైర్మన్ పురపాటి రాజిరెడ్డి, స్థానిక సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లె గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, మాజీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు,వివిధ గ్రామాల సర్పంచులు,పాల్గొన్నారు

గొల్లపల్లి ఉపసర్పంచ్ కు మంత్రి అడ్లూరి పరామర్శ



గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి ఉప సర్పంచ్ గురిజేల బుచ్చిరెడ్డి నానమ్మ వెంకమ్మ ఇటీవల మృతిచెందగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంట మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న,మాజీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్,నాయకులు చిర్ర గంగాధర్,చెవుల మద్ది గంగాధర్ , ఓర్సు విజయ్, కాసారపు ప్రవీణ్,కొండ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు డైరెక్టర్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను మోడల్ స్కూల్స్ అదనపు డైరెక్టర్ శ్రీనివాస్ చారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలకు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించిన ఆయన, బోధన, పరిపాలన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న మధ్యాహ్న భోజనం, దానికి సంబంధించిన మెనూ, మౌలిక వసతులు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచడంతో పాటు, ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము, పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి రవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు

ధర్మపురి వార్త

స్మశానవాటిక రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని వినతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



లింగాపూర్ అనుబంధ గ్రామమైన ఉప్పుపల్లె స్మశానవాటిక రహదారి ఆక్రమణకు గురైందని, ప్రభుత్వ భూమిని కాపాడి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు, మహిళలు డిప్యూటీ తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ సర్వేయర్‌తో భూమిని పరిశీలించి ఆక్రమణలు తొలగించి, రహదారి నిర్మాణాన్ని సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొశెట్టి వీరేశం, ఉపసర్పంచ్ గజ్జి రమ తిరుపతి పాల్గొన్నారు

రైతు వేదికలో విత్తన మేళా

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల రైతు వేదికలో విత్తన మేళాను వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు వర్షాధార పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే యూరియా నమోదు చేసిన రైతులకు మాత్రమే అందజేయబడుతుందని, ప్రభుత్వం సూచించిన ఏడు సన్నరకాల వరి విత్తనాలనే వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నందగిరి సహకార సంఘం చైర్మన్ భాస్కర్ రెడ్డి, పెగడపల్లి సర్పంచ్ అరుణ శ్రీనివాస్, మద్దులపల్లి సర్పంచ్ బలరాం రెడ్డి, ఎదుమోటలపల్లి సర్పంచ్ శ్రీవాణి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదారి తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, సహకార సంఘం ప్రధాన కార్యనిర్వాహక అధికారి, విత్తన విక్రేతలు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు భోజన సౌకర్యం

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి మండలం,నేరెళ్ల గ్రామ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ కాసారపు బాలగౌడ్ మంగళవారం భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా బాలగౌడ్ మాట్లాడుతూ ఎండ తీవ్రతలో సైతం పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు తన వంతుగా ఏదైనా చేయాలని భావించి,భోజన వసతిని కల్పించానని అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ ఉపాధి కూలీల పట్ల సర్పంచ్ బాల గౌడ్ చూపించిన అభిమానం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసరపు కొమురయ్య, వార్డు సభ్యులు శంకర్, రాకేష్, లత, పంచాయతీ కార్యదర్శులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం

ముత్తారం, ప్రభాతవార్త:

ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం పొందవచ్చని రామగుండం ఉద్యాన అధికారి ఎ.జ్యోతి తెలిపారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ముత్తారం మండల కేంద్రానికి చెందిన రైతు మూడెడ్ల సమ్మక్క 3.5 ఎకరాల పొలంలో ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయిల్ పామ్ సాగు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఒక ఎకరానికి 57 మొక్కలు నాటాల్సి ఉంటుందని, ఒక్కో మొక్క ధర 20 రూపాయలు మాత్రమే కాగా, ఒక ఎకరానికి అవసరమైన మొక్కల కోసం రైతులు కేవలం 1140 రూపాయలు చెల్లించి దరఖాస్తు



చేసుకోవచ్చని వివరించారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 130 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. మొక్కలు నాటిన 3 సంవత్సరాల తర్వాత గెలలు రావడం ప్రారంభమవుతాయని, ఆ వరకు రైతులు పప్పుధాన్యాలు, కూరగాయలు, బంతి, పసుపు, మిర్చి వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. అలాగే, మొక్కలు నాటిన మొదటి సంవత్సరం నుండి 4 సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం ఎకరానికి 4200 రూపాయల చొప్పున ఎరువులు, సాగు ఖర్చుల కోసం రాయితీ అందించబడుతుందని తెలిపారు. తెలంగాణ సూక్ష్మ సేద్య పథకం ద్వారా బీసీ రైతులకు 80 శాతం, పెద్ద రైతులకు (5 ఎకరాలకు పైబడిన వారు) 70 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీపై బిందు సేద్య పరికరాలు అందజేయబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రాజశేఖర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, రైతులు పాల్గొన్నారు.

రూ.1.50లక్షల ఎల్ ఓ సీ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన నీలం రవళికి రూ.1.50లక్షల ఎల్ ఓ సీ మంజూరు అయ్యింది. రవళి అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సి ఎం ఆర్ ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో రూ.1.50లక్షల ఎల్ ఓ సీ మంజూరు అయ్యింది. మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకుడు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రవళి కుటుంబ సభ్యులకు ఈ ఎల్ ఓ సీ అందజేశాడు. వైద్య ఖర్చులకు ఎల్ ఓ సీ మంజూరు చేయించిన మంత్రికి ఈ సందర్భంగా రవళి, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ల

ఏరులై పారుతున్న మురుగు చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో మురుగు నీరు ఏరులై పారుతుంది. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలో ప్రధాన రహదారి చెరువును తలపిస్తుంది. దీంతో కాలినడకన, ద్విచక్ర వాహనాలపై వెళ్ళే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు గ్రామంలో నిర్మించిన సైడ్ డ్రైన్‌లపై అక్రమ కట్టడాలను తొలగించాలని, పూడిక తీత తీయాలని గ్రామసభల్లో తీర్మానాలు చేసిన, గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో, జిల్లా కలెక్టర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇదే పరిస్థితి ఉండటంతో గ్రామస్తులు వ్యాధుల భారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణం స్పందించి ప్రధాన రహదారి పై ఉన్న వర్షం నీటిని, సైడ్ డ్రైన్లపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి, మురికి కాలువలను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముత్తారం రైతు వేదికలో విత్తన మేళా

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం రైతు వేదికలో ప్రైవేటు డీలర్ల ద్వారా విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా వరిలో బోనస్ వర్తించే 7 రకాలు, అదేవిధంగా పత్తి, మిరప, కందులు, కూరగాయలు వంటి విత్తన రకాలను ప్రదర్శించారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో విత్తన మేళాను సందర్శించి తమకు కావలసిన నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి జె.అనూష పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ ఈ మేళాను ఏర్పాటు చేసిందని వివరించారు. ముఖ్యంగా వరిలో ప్రభుత్వం ప్రకటించిన బోనస్ వర్తించే 7 రకాల విత్తనాలపై రైతులు ప్రత్యేక ఆసక్తి కనబరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్ రవీందర్ రావు, పీ ఏ సీ ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ ఎస్ రుసుము తగ్గింపు

మున్సిపల్ కమిషనర్ మనోహర్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు ప్రభుత్వము ప్రకటించిన ఎల్ ఆర్ ఎస్ రుసుము 25శాతం తగ్గింపు రాయితీ, 31 జూలై 2026 వరకు పొడగించడం జరిగిందని కమిషనర్ మనోహర్ తెలిపారు. 2020 సంవత్సరములో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31 జూలై 2026లోగా పూర్తి ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందాలని ఆయన సూచించారు .కావున ఈ అవకాశాన్ని వెంటనే వినియోగించుకొని మీ యొక్క ప్లాటును క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.

మహిళా సమాఖ్యల గ్రేడింగ్ ప్రక్రియ పూర్తి

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణ మహిళా సమాఖ్య పరిధిలోని 24 ఏరియా లెవెల్ ఫెడరేషన్ ల గ్లోడింగ్ ప్రక్రియ పూర్తయిందని పెద్దపల్లి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ప్రాంతీయ మేనేజర్ ఆర్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో, స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ తరఫున మంథని మహిళా పట్టణ సమాఖ్య పరిధిలోని 24 ఏరియా లెవల్ ఫెడరేషన్ల గ్లోడింగ్ ప్రక్రియ నిర్వహించారు.ఈ గ్లోడింగ్ ప్రక్రియ పూర్తికావడంతో అర్హత సాధించిన గ్లోడింగ్ పొందిన ఏరియా సమాఖ్యలకు చెందిన, మంథని మహిళా పట్టణ సమాఖ్య పరిధిలోని అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు . ఈ ఆర్థిక అవకాశాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. ప్రైవేట్ మైక్రో ఫైనాన్స్ సంస్థల అధిక వడ్డీ రుణాలకు బదులుగా, స్త్రీ నిధి ద్వారా లభించే తక్కువ వడ్డీ, సులభమైన పారదర్శకమైన రుణ సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు

సీలింగ్ భూములను పరిశీలించిన కలెక్టర్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఓడేడు శివారులో గల వెంకటేశ్వర్లపల్లి గ్రామ పరిధిలో సీలింగ్ భూములను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూముల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో అంధత్వ నివారణకు లయన్స్ క్లబ్ కృషి : డా. శరణ్య యాదవ్

రామగిరి ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో అందత్వ నివారణకు లయన్స్ క్లబ్ సెంటనరీ కాలనీ కృషి చేస్తుందని డా,, శరణ్య యాదవ్ అన్నారు. మంగళవారం రామగిరి మండలం బుధవారంపేట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ కన్నూరు రవీందర్ ఉప సర్పంచ్ బుద్దార్తి విజయ, పాలకవర్గ సభ్యులు క్లబ్ ఉపాధ్యక్షుడు బుద్దర్తి బుచ్చయ్య పటేల్ ను సంప్రదించి డాక్టర్ శరన్న యాదవ్ కు తెలుపగా వారు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిగురు సురేష్ తో చర్చించి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డా,,శరణ్య యాదవ్ మాట్లాడుతూ ఈ శిబిరంలో టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 86 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 30 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు దాదాపు 600 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలను ఉచితంగా అందించామని తెలిపారు. భవిష్యత్తులో రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇటువంటి కంటి వైద్య శిబిరాలను నిర్వహించేందుకు క్లబ్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కంటి ఆపరేషన్ల ద్వారా దృష్టి సమస్యలు తగ్గిపోవడమే కాకుండా, కంటి చూపు కోల్పోయే ప్రమాదం కూడా తగ్గుతుందని, కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆమె వివరించారు. తమ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం లేదా కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించాలనుకునే వారు లయన్స్ క్లబ్ ప్రతినిధులను సంప్రదించాలని కోరారు. అలాగే ఇట్టి అవకాశం కల్పించిన రేకుర్తి హాస్పటల్ చైర్మన్ ప్రకాష్ హుల్ల ,వైస్ చైర్మన్ చిదుర సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శరణ్య యాదవ్ తో పాటు క్లబ్ ప్రతినిధులను గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్, మోలుమూరి శ్రీనివాస్, ఐ విజన్ ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, పరంకుశం శ్రీనివాస్ చారి, గ్రామ కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు మార్క్ చంద్రశేఖర్, స్వరూప, అనూష, రాకేష్, హర్షిత, శ్రావణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ భూమిని అక్రమార్కుల నుండి కాపాలి

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ పరిధిలోని సర్వే నెంబం ఉన్న 62 ఎకరాల సీలింగ్ భూమిని అక్రమార్కుల నుండి కాపాడి అర్హులైన గిరిజన కుటుంబాలకు కేటాయించాలని గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ లోని భూమిని స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కాలంలో సీలింగ్ భూమిగా ప్రకటించారని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా కొందరు వ్యక్తులు అక్రమ పట్టాలు సృష్టించుకుని ఆ భూమిని సాగు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. గ్రామంలోని నాయకపు వర్గానికి చెందిన సుమారు 40 గిరిజన కుటుంబాలు భూమి లేక కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాయని, ఈ భూమిని వారికి కేటాయించి ఉపాధి కల్పించాలని కోరారు. మాల్ పటేల్ నుండి మానేరు వరకు, కాల్వపెల్లి పెద్దమ్మ తల్లి గుడి వరకు ఉన్న నక్క బాటను కొందరు రైతులు ఆక్రమించడంతో ఇతర రైతులు వ్యవసాయ భూములకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్ల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని, తహసీల్దార్, ఆర్డీఓలకు విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వెంకటేశ్వరపల్లె ఆవాసంలో నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బీ రోడ్డు ఇండ్ల స్థాయికంటే ఎత్తుగా ఉండటంతో వర్షపు నీరు ఇండ్లలోకి చేరే ప్రమాదం ఉందని తెలిపారు. ఇండియన్ ఆయిల్ పంపు నుండి రోడ్డు ఇరువైపులా సీసీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి వర్షపు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ఈ సమస్యలన్నింటిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి కోరారు.

మేడిపల్లి భూములలో సేద్యం పనులు చేయకూడదు

రామగిరి ప్రభాతవార్త:

మండలం మేడిపల్లి భూములలో ఎలాంటి సేద్య పనులు చేయకూడదని ఆర్డిఓ కాసబోయిన సురేష్ అన్నారు. మంగళవారం తాసిల్దార్ పర్ణాంది సుమన్ అధ్యక్షతన ట్రాక్టర్ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. మేడిపల్లి శివారులోని భూములు ఇండస్ట్రీయల్ పార్క్ నకు అప్పగించడం జరిగిందని ఇండస్ట్రియల్ సంబందించిన భూములలో ఎలాంటి సేద్యం, ట్రాకర్ తో పనులు చేయవద్దని సూచించారు. ఈ భూములలో ట్రాక్టర్ తో సేద్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె మహేష్, జిపిఓ వెంకటేశ్వర్లు , ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు నాడెం లింగయ్య, శ్రీనివాస్, రాజయ్య, సురేష్ , పాల్గొన్నారు.

మాదన్నపేట జడ్పీహెచ్ఎస్‌కు 12 వీల్‌చైర్ల విరాళం -

దాతృత్వం చాటిన పూర్వ విద్యార్థి

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం, మాదన్నపేట: స్వంత గ్రామంపై ఉన్న మమకారంతో, పాఠశాల అవసరాలను గుర్తించి మాదన్నపేటకు చెందిన



వేణిశెట్టి గౌరిశంకర్ దాతృత్వం చాటుకున్నారు. మాదన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆయన రూ. 72,000 విలువైన 12 వీల్‌చైర్లను అందజేశారు. గతంలో గంగు ప్రభాకర్ రావు చేసిన సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని, "సొంత ఊరికి తన వంతు సహాయం చేయాలి" అనే సంకల్పంతో బండి శ్రీహరి ప్రోత్సాహంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. విరాళాన్ని స్వీకరించిన గ్రామ సర్పంచ్ కత్తి రమేష్, ఏఎపీసీ ఛైర్మన్ రజిత, ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, ఉపాధ్యాయులు రాంబాబు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గ్రామస్తులు దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తినిచ్చి, గ్రామాభివృద్ధికి దోహదపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా కమలాపూర్‌లో అవగాహన ర్యాలీ

కమలాపూర్: ప్రభాత వార్త.

"డ్రగ్స్ రహిత తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం కమలాపూర్‌లో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గూడూరులోని ఎంజేపీ పాఠశాల విద్యార్థులు కమలాపూర్



గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించారు. ర్యాలీలో విద్యార్థులు "డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు", "యువత భవిష్యత్తును కాపాడుకుందాం" వంటి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎస్ఐ వి. దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. యువతను చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఎస్ఐ అన్నారు. కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కూడా పాల్గొని విద్యార్థుల ప్రయత్నాన్ని అభినందించారు. మాదకద్రవ్యాల నివారణలో సమాజం అంతా భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు కలిసి నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం స్థానికుల్లో సానుకూల స్పందనను కలిగించింది.

పాఠశాల బంద్ విజయవంతం..

.జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను మంగళవారం బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట నగర కార్యదర్శి పాలిక నిరూప్



మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదిస్తామని మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి బోగం శశాంక్, చల్లూరి రోహిత్, యమగంటి నికిత్, అఫ్రిది, విద్యార్థి సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికపై శిక్షణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 22 జూన్ 2026 నుండి 5రోజుల శిక్షణ కార్యక్రమం 26.06.2026 వరకు జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ హైద్రాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక పథకం కింద ప్రారంభించడం జరిగింది. 2వ రోజు మంగళవారం హైద్రాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నిర్మల పాల్గొని శిక్షణ తీసుకుంటున్న మహిళలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల మాట్లాడుతూ జనప నార సంచుల తయారీ ఒక మంచి స్వయం ఉపాధి అవకాశం అని, గ్రామీణ షెడ్యూల్ కులాల మహిళలు ఈ నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా, మహిళలు ఆరోగ్య విషయాల పై కూడా శ్రద్ధ వహించాలని కోరారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళా సాధికారత సాధ్యం అవుతుందని, ప్రతి ఒక్క మహిళ ఇలాంటి అవకాశాల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీరికి శిక్షణ నిమిత్తం అవసరమైన సామగ్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రశాంతి, మాస్టర్ ట్రైనర్ రాజహంస 25 మంది షెడ్యూల్ కులాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



రైతు వేదికలలో విత్తనమేళ.....రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి.....

జమ్మికుంట వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని జమ్మికుంట వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని బిజీగిర్ షరీఫ్ , మడిపల్లి , ఆబాదీ జమ్మికుంట రైతువేదికలలో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం సూచించిన 7 నన్న రకాల వరి విత్తనాలు నుండి జమ్మికుంట మండలంలో అందుబాటులో ఉన్న రకాలను మూడు రైతువేదికల నందు సంబంధిత విత్తన డీలర్ల ద్వారా అమ్మకాలు జరపడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించడం కొరకు ఇట్టి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేయాలని మండలములోని రైతు సోదరులను మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ కోరారు. మంగళవారం ఆబాది జమ్మికుంట రైతువేదికలో నిర్వహించిన విత్తన మేళలో నలుగురు రైతులు ఆర్ ఎన్ ఆర్ 15048, కేఎన్ఎం1638 విత్తనాలను కొనుగోలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, ఏఈఓ సాయికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులుఓజ్జ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల మట్టిలోని మాణిక్యాలని నేడు అంతర్జాతీయ జాతీయస్థాయిలో గ్రామీణ ప్రాంత విద్యార్థులే ఉన్నారని



స్పోర్ట్స్ ద్వారా శారీరక దారుణ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఉన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వారి జీవితానికి బంగారు బాటలు వేసుకునే విధంగా స్పోర్ట్స్ రంగాన్ని ఎంచుకొని దానిలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షి ంచారు. జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ అంబాల ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ బుర్ర కుమార్, గౌరవ అధ్యక్షులు సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు రాజేందర్, మాజీ ఎంపిటిసి రహీం, కొండపర్తి ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

క4ఇనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప దేశభక్తుడు, జాతీయవాది శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం ఇల్లందకుంట మండల బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధానులు ఉండరాదు అనే ఆయన సిద్ధాంతం భారత ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. దేశ సమగ్రత, జాతీయత, భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. భారతదేశ ఐక్యత, అఖండత కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే భారతీయ జనసంఘ్ స్థాపన ద్వారా దేశ రాజకీయాల్లో జాతీయవాద భావజాలానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శిలు గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు ఇంగ్లే ప్రభాకర్, రావుల విజయ్ బాబు, మండల ఉపాధ్యక్షులు చింతల ఐలయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు గుడికందుల పావని, వొద్దుల దేవేందర్, కోడం భరత్, రామ్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

-- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరాం

సైదాపూర్, ప్రభాత వార్త:

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు అప్రమత్తంగా ఉండాలని, అలాగే సమయపాలన ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శ్రీరాం సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు రిజిస్టర్, రక్త పరీక్షల గది, నమూనా సేకరణ, వ్యాక్సిన్ రూమ్, మందుల గదిని పరీక్షించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. పాముకాటు, తేలు కాటు వ్యాక్సిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రసవాల సంఖ్య పెంచక పోవడం పట్ల, సమయం పాలన తదితర అంశాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు, అధికారులతోపాటు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే సిబ్బందికి పలు సూచనలు, సలహాలు పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి హుజురాబాద్ డివిజన్ డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ శ్రావణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కి విద్యార్థులు బానిస కావద్దుసీఐ బొల్లం రమేష్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

విద్యార్థి దశలో ఉన్న యువత మత్తు పదార్థాలు గంజాయికి బానిస కాకుండా తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని



తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ అన్నారు. మంగళవారం మండల లోని శ్రీ చైతన్య డిఫెన్స్ కళాశాలలో మత్తు పదార్థాలు గంజాయి పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఇటీవల యువత మత్తు పదార్థాలు గంజాయికి బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆ బాటలో కాకుండా మంచి బంగారు భవిష్యత్తు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ తిలక్, పోలీస్ సిబ్బంది కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

భక్తాంజనేయ ఆలయ పున నిర్మాణోత్సవం ప్రారంభం..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లో శ్రీ శంకు చక్ర ఆది పెరుమాండ్లక్తాంజనేయ స్వామి ఆలయ పున నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఆంజనేయ ఆలయ పున నిర్మాణంతోపాటుతో పాటు శిఖర ప్రతిష్టా మహోత్సవం, గణపతి,నాగదేవత, నవ గ్రహ విగ్రహాల ప్రతిష్టా మహోత్సవాన్ని



యక్షాచార్యులు శ్రీమాన్ వానమామలై పవన్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్నీ ఏర్పాటు చేసింది. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా పేరున్న ఆంజనేయస్వామి ఆలయ పున నిర్మాణంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు, చుట్టు పక్కన గ్రామాల భక్తులు, కరీంనగర్ భక్తులు భాగస్వాములై ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. ప్రారంభోత్సవంలో భాగంగా ఈరోజు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశం, మూలమంత్ర హోమం, స్థాపితా దేవతా హోమం, నిత్య పూర్ణాహుతి, జలాధివాసము, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం ధాన్యాధివాసం, మంగళా శాసనం, ఫల పుష్ప శయ్యాధివాసము కార్యక్రమాలు, గురువారం ఉదయం గణపతి, నాగదేవత, నవగ్రహ విగ్రహ, యంత్ర ప్రతిష్ట, ధ్వజస్తంభ, శిఖఱ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి చక్రధరస్వామి తోపాటు సహాయ అర్చకులు లక్ష్మీ ృవర్ధన్, హర్షవర్ధన్, విష్ణువర్ధన్ ల మంత్రోచ్చరణల మధ్య పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిష్టా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, కేడిసిసి మాజీ చైర్మన్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్టిక్కర్ల పేరుతో బాదుడు.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఆర్టీఏ కార్యాలయం లో స్టిక్కర్లు, క్యూ ఆర్ కోడ్ పేరు తో ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని డీసీఎం అసోసియేషన్ ఆధ్వర్యం లో నిరసన చేపట్టారు. స్టిక్కర్లు వుంటేనే లారీలు, డీసిఎంలు ఫిట్నెస్ చేస్తున్నారని, స్టిక్కర్లు లేవుంటే ఫిట్నెస్ చేయటం లేదని బండి బయటకు పంపిస్తున్నారని డీసిఎం అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్టిక్కర్ల పేరు మీద ఒక వాహనానికి ఏడు వేలు వసూల్ చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మద్దికుంట సర్పంచ్, మండల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ తెలిపారు. మండలంలోని మద్దికుంట గ్రామపంచాయతీ



కార్యాలయంలో చల్మెడ ఆనందరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో వివిధ రకాల రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ముందుగా గ్రామ సర్పంచ్ శ్రీధర్ గౌడ్, ఎస్సై తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, ఏఎన్ఎం శోభ, చల్మెడ వైద్యులు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేణికుంట రైతు వేదికలో విత్తన మేళా

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం రేణికుంట రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 30 తేది వరకు రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది ఈ మేళాలో రైతులకు నాణ్యమైన సన్న రకాల వరి విత్తనాలు, నానో యూరియా, నానో డి.ఎ.పి (దీతిశి) అందుబాటులో ఉంచడంతో పాటు వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు రైతులకు సన్న రకాల వరి విత్తనాల ప్రత్యేకతలు, అధిక దిగుబడికి అనుసరించాల్సిన సాగు విధానాలు, అలాగే నానో యూరియా మరియు నానో దీతిశి వినియోగం వల్ల ఎరువుల సామర్థం పెరగడం, ఖర్చులు తగ్గడం, పంటల దిగుబడి మెరుగుపడడం వంటి అంశాలను అధికారులు వివరించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడు రైతులు ఈలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఎలుక అంజనేయులు, మానకొండూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్, వ్యవసాయ అధికారి సురేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత, ఆత్మ అధికారి అర్చన రైతులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

ఘనంగా డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ మానకొండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయవాది, విద్యావేత్త, దేశభక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ



సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కందిరాజు రెడ్డి మాట్లాడుతూ భారతదేశ సమగ్రత, ఏకత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనేత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. భారతీయ జనసంఘ్ స్థాపకులలో ఒకరైన ఆయన దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధానమంత్రి ఉండాలనే సిద్ధాంతంతో కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా ఉద్యమించారని తెలిపారు.ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానమంత్రులు ఉండరాదు అనే నినాదంతో దేశ సమైక్యత నీకోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలని, దేశభక్తి, జాతీయ సమైక్యత కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్, మియపురం లక్ష్మణచారి, శ్రీనివాస్, బాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ, తాడూరి కిరణ్ రెడ్డి, బలరాం, సునంద్, నరేందర్, సాయి,బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో రైతు వేదికలలో విత్తన మేళ, రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు అనే కార్యక్రమంలో భాగంగా సుందరగిరి రైతువేదికలో మంగళవారం రోజున విత్తన మేళ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మానకొండూరు అగ్రికల్చర్ ఏడియే శ్రీధర్ మాట్లాడుతూ ఈ నెల 23 వ తేదీ నుండి 30 వరకు వరకు ప్రతి రైతు వేదికలో విత్తన మేళ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విత్తన మేళ లో సన్న వడ్ల విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డి ఏపి లు లభ్యమవుతాయన్నారు. కావున రైతు సోదరులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ జంగ శిరీష గారు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, పాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకుడు

శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి ఘన నివాళి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి శ్రేణులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కొలకాని రాజు, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ మాట్లాడుతూ కలకత్తా నగరంలో జన్మించిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిన్న వయసులోనే బెంగాల్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు, స్వాతంత్రం తరువాత 1947 నుండి 1950 సంవత్సరం వరకు నెహ్రూ క్యాబినెట్ లో కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆసమయంలో నెహ్రూ జమ్మూ,కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 అప్పటి ప్రత్యేక అనుమతి వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించి, కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి, 1951లో భారతీయ జన్ సంఘ్ ను స్థాపించారని, జన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడిగా జమ్మూ కాశ్మీర్ లో"ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు ప్రధానులు,రెండు జెండాలు ఉండవు"అనే నినాదంతో దేశ ప్రజల మద్దతు కూడగట్టేందుకు కాశ్మీర్ పర్యటనకు వెళ్లిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని అప్పటి ప్రధాని నెహ్రూ, కాశ్మీర్ ప్రభుత్వాలు కలిసి యాత్రను అడ్డుకుని జమ్మూ కాశ్మీర్ జైల్లో 40 రోజులపాటు నిర్బంధంలో ఉంచారని తెలిపారు. జూన్ 23వ తేదీన జైల్లోనే శ్యామా ప్రసాద్ ముఖర్జీ మరణించారు. ఆయన మరణ వార్త అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తూ నరేంద్ర మోడీ 2019 ఆగస్టు 5న భారత ప్రభుత్వం జమ్మూ !! కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370లోని ఎక్కువ భాగాన్ని రద్దు చేసిందని కొనియాడారు. భారత రాజకీయ చరిత్రలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు, ఈకార్యక్రమంలో ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, ఆకుల తిరుపతి, నిరుపమా రాణి,కేస స్వరూప, పల్లపు రవి, గంగాభవాని, బచ్చు శివన్న, మోర్చ అధ్యక్షులు నసీరుద్దీన్, ఆకుల పోచయ్య, తుర్పాటి శంకర్, పసునూటి శివ, పనికారి రమేష్, పొడేటి అనిల్, అశోక్, ఉడుగుల మహేందర్, మురికి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జానపద, శాస్త్రీయ నృత్యాల్లో తనదైన ముద్ర వేస్తున్న బాలనర్తకి పరకాల చైత్ర

కమలాపూర్: ప్రభాతవార్త

చిన్న వయసులోనే కూచిపూడి, జానపద నృత్యాల్లో అసమాన ప్రతిభ చాటుతూ జిల్లాకు పేరు తెస్తున్న బాలనర్తకి పరకాల చైత్ర.కమలాపూర్ మండలానికి చెందిన చైత్ర ప్రస్తుతం హనుమకొండ భీమారం ప్రాంతంలో నివసిస్తున్న పరకాల శిరీషశ్రీనివాస్ దంపతుల కుమార్తె. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న ఈమె, గత ఐదేళ్లుగా కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందుతూనే జానపద నృత్యంలోనూ నైపుణ్యం సాధించింది. చదువుతో పాటు నృత్యంలోనూ సమానంగా రాణిస్తూ తక్కువ కాలంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వేదికలపై 200కి పైగా ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల మన్ననలు అందుకుంటోంది.ఇటీవల 21 జూన్ 2026న ఖమ్మంలో కేడిఎంఏ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రూ. 5,000 నగదు బహుమతి అందుకుంది. చైత్ర ప్రతిభపై ఆమె గురువు ఎస్సీఎన్ కళా క్షేత్రానికి చెందిన కొంతం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్వహణ కమిటీ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చైత్ర పాల్గొని భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే నృత్యంతో ప్రశంసలు అందుకుంది. 14 జూన్ 2026న అంజలి మీడియా, అందరి టీవీ సంయుక్తంగా నిర్వహించిన "కాకతీయ మహా నృత్య కళావైభవం" కార్యక్రమంలో 5001 మంది కళాకారిణులతో కలిసి శాస్త్రీయ బృంద నృత్యంలో పాల్గొని కాకతీయ బుక్ ఆఫ్ నేషనల్ రికార్డులో చోటు సంపాదించింది.రాజమహేంద్రవరం, విశాఖపట్నం, నాందేడ్, గుంటూరులో జరిగిన జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన చైత్ర, తన ప్రతిభతో పలు రికార్డులు, చైల్డ్ అవార్డులను సొంతం చేసుకుంది.నృత్యంతో పాటు చదువులోనూ రాణిస్తున్న చైత్ర భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తల్లిదండ్రులు, బంధుమిత్రులు ఆకాంక్షి స్తున్నారు.



గూడూరు రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం.-

నాణ్యమైన విత్తనాలపై రైతులకు అవగాహన..

కమలాపూర్: ప్రభాతవార్త

.కమలాపూర్ మండలం గూడూరు: రైతులకు మంచి దిగుబడినిచ్చే నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా కమలాపూర్ మండలం గూడూరు రైతు వేదికలో విత్తన మేళాను నిర్వహించారు.ఈ మేళాను గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, కమలాపూర్ ఏఎంసీ చైర్పర్సన్ తోటపల్లి ఝాన్సీ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్ రావు సంయుక్తంగా ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయంలో విజయానికి సరైన సమయంలో నాణ్యమైన విత్తనాల ఎంపిక చాలా కీలకమని అన్నారు. రైతులు తమ భూసారానికి, వాతావరణానికి అనుగుణంగా ఉండే రకాలను ఎంచుకుని సాగు చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు.మేళాలో వరి సన్న రకాలైన బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 1504, కేఎన్ఎం 1638, 7715, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 44 వంటి రకాలను రైతుల పరిశీలన కోసం ఉంచారు. రైతులు వీటిని పరిశీలించి, అవసరమైన విత్తనాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలు రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు దిగుబడిని పెంచేందుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేణు, ఏఈఓ ప్రశాంత్, వ్యవసాయ విస్తరణాధికారి, రైతులు చంద్రశేఖర్, సాంబయ్య, మహేందర్, కుమారస్వామి, రాజ్ కుమార్, నాగరాజు, బిక్షపతి,మోటం సంపత్,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎస్.ఐ.ఆర్. నిర్వహణపై ఆర్డీవోకు వినతి..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టబోవు సర్ ప్రోగ్రాం ఈనెల జూన్ 25 నుండి ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్ కు ఎనిమరేషన్ / గణన లెక్కించు ఫామ్స్ను నిర్వహించనున్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో హుజూరాబాద్ డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ కం అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ జల కుమారి హుజూరాబాద్ ఆర్డివో ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఓటర్ గణన లెక్కింపు ఫారంలో తెలుగులో మాత్రమే ఇవ్వబోతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో, హుజూరాబాద్ నియోజకవర్గంలో ముస్లింలు, క్రిస్టియన్స్, ఇంగ్లీష్ మీడియం చదివిన పౌరులు తెలుగులో ఉన్న ఫారం లు నింపడం ఇబ్బంది అవుతుందని, తెలుగుతోపాటు ఇంగ్లీష్ లో కూడా ముద్రణ ఉండాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ కు హుజూరాబాద్ ఆర్డిఒ ద్వారా తెలుపుతూ వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల వెంకట్, జిల్లా కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వరికుటి మదన్ రావులతో పాటు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.





రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో....

.రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.....

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు, వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తవుతున్న నేటికీ హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. మంగళవారం రోజున సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక డిక్లరేషన్లు ప్రకటించి వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ నిరక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ15000వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ 12000 మాత్రమే ఇస్తామని అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు దఫాలుగా రైతులకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని, గత రబీ సీజన్ పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులు నేటికీ పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏప్రిల్ నెలలో ఎకరానికి రూ 6000, రెండు ఎకరాల వరకు,రైతుల అకౌంట్లో వేసి చేతులు దులుపుకున్నారన్నారు. మే మాసంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించి ఆచరణలో విఫలమయ్యారన్నారు. కౌలు భరోసా, కూలి భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ హాయంలో రెండు పంటలకు కాదు మూడు పంటలకు పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి నేడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రబీ సీజన్ పెట్టుబడి సాయం పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో జమ చేయాలని,ఖరీఫ్ సీజన్ కు గాను ఒకే దఫా పెట్టుబడి సాయం రైతుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సేకరించిన మొక్కజొన్న డబ్బులను ఎందుకు రైతుల అకౌంట్లో జమ చేయడం లేదని ప్రశ్నించారు. కౌలు భరోసా కూలి భరోసా నిధులు వెంటనే అకౌంట్లో జమ చేయాలన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు, సన్న వడ్ల బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లో ఎప్పుడు జమ చేస్తారని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. యూరియా యాప్ ను రద్దుచేసి రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు ఉంచాలని డిమాండ్ చేశారు. రైతుల పొట్ట గొట్టే రైతు డిస్కమును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై దశలవారీగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతులకు కార్మికులకు యువజనులకు విద్యార్థులకు మహిళలకు అనేక వర్గాల ప్రజలకు ఎన్నికలకు ముందు 400కు పైగా హామీలు, డిక్లరేషన్లు ఇచ్చి అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నీటి మీది రాతలుగా భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు ఎక్కడికక్కడ నిలదీస్తామన్నారు.రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి ఎన్నికల హామీలు అమలు అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్ , నాయకులు చేల్పూరి రాములు గుండేటి వాసుదేవ్, పిల్లి రవి, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, కన్నం సదానందం, రావుల ఓదెలు, దాసరి మొగిలి, సురేష్, రాచపల్లి ఐలయ్య, కట్ట స్వామి, ఎల్లయ్య, సంతోష్, దేవయ్య పాల్గొన్నారు.



అధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి అస్తమయం..

230 అయ్యప్ప స్వామి ఆలయాలలో విగ్రహాప్రతిష్ట చేసిన గురుస్వామి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఈహలోక వైకుంఠంగా పిలువబడే తిరుపతి పట్టణంలో పుట్టి పెరిగిన వేద బ్రాహ్మణుడైన బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి (80) సోమవారం గుండెపోటుతో మృతి చెందడంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట, కాల్వశ్రీరాంపూర్, నర్సింగాపూర్, వరంగల్ పాత జిల్లా పరిధిలోని నర్సంపేట, నిజామాబాద్, కామారెడ్డి పట్టణాలలో ఆయన మరణవార్త అయ్యప్ప స్వామి భక్తులకు, అయ్యప్ప స్వామి గురుస్వాముల మదిలో పెనువిషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. చిన్ననాటి నుండి అధ్యాత్మిక చింతనతో గురువుల వద్ద వేద విద్యను అభ్యసించి, వందలాది మందికి గురుపదేశం చేసి ఎన్నో అధ్యాత్మిక రచనలు, అధ్యాత్మిక బోధనలు, ప్రవచనాలు చేస్తూ అనేక టివి ఛానల్‌లలో ప్రతియేట కార్తికమాసంలో అయ్యప్ప స్వామి మహాత్యం, అయ్యప్ప మాలధారణ, నియమనిబంధనలు యావత్తు లోకానికి అందించిన గొప్ప అయ్యప్ప గురుస్వామి ఇక లేడు అన్న నిజాన్ని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములు కన్నీంటి పర్యాంతమయ్యారు. ఆయన 40 సంవత్సరాలుగా నిరంతరంగా నడుపుతున్న అయ్యప్ప విజయం అధ్యాత్మిక మాసపత్రిక ప్రధాన సంపాదకులుగా.. అయ్యప్ప స్వామి జీవిత హితవృత్తాన్తానికి చెందిన ఎన్నో గొప్ప గొప్ప పుస్తకాలను రాసి అయ్యప్ప భక్తులకు వరప్రసాదంగా అందించారు. ఈ రచనలతో తమిళం, కన్నడ, మలయాళం, ఆంగ్లం తెలుగు భాషలలో మంచి ప్రావిన్యత కల్గిన గొప్ప రచయితగా సుపరిచితుడయ్యాడు. కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో సంవత్సరంలో ఒకమారు స్వామి వారికి అభిషేకం చేసే గురుస్వామి ఆయన జీవితకాలంలో తెలుగు రాష్ట్రాలలో సుమారు 230 శ్రీ అయ్యప్ప స్వామికి నూతనంగా నిర్మించిన ఆలయాలలో ఆయన కుమారుడైన బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ గురుస్వామితో కలిసి ఇరువురి చేతుల మీదుగా విగ్రహా ప్రతిష్టలు నిర్వహించిన అధ్యాతిక గురువుగా చంద్రమౌళి గురుస్వామి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలో జగమెరిగిన

బ్రాహ్మణుడిగా వాసికెక్కారు. ఆయన రచించిన అధ్యాత్మిక రచనలకు మలేషియా యూనివర్సిటీ డాక్టరేట్ అందజేసి గౌరవంగా సత్కరించగా, ఉభయ తెలుగు రాష్ట్రాలలో అయ్యప్ప మహాత్యంపై ఆయన అందించిన రచనలకు నాటి ఉమ్మడి రాష్ట్రంలో ఆయనకు బ్రహ్మశ్రీ అవార్డు అందించారు.



తిరుపతి పట్టణానికి 16కిలోమీటర్ల దూరంలో శ్రీ అయ్యప్ప స్వామి 18 అవతారాల అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించి నిత్య దీప, దూప నైవేద్యాలతో ఆలయాన్ని ముందుకు కొనసాగిస్తున్నారు. అనాథ పిల్లలకు అక్కడ ఆశ్రమాలను నెలకొల్పి వారికి భోజనం, చదువు అందించడంతో చంద్రమౌళి గురుస్వామి పేరుప్రతిష్టలు దశదిశలా మరింత వ్యాప్తి చెందాయి. అధ్యాత్మిక రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గౌరవ ప్రదంగా ఇటీవలనే జాతీయ పద్మశ్రీ అవార్డుకు ఆయనను ఎంపిక చేస్తున్నట్లు 15రోజుల క్రితమే సమాచారం ఆయన కుటుంబానికి అందించారు. అవార్డు అందుకోకముందే అనంతలోకాలకు భువి నుండి దివికి ఏగిన చంద్రమౌళి గురుస్వామి అధ్యాత్మిక ప్రసంగాలు ఆయన రచనలు యావత్తు భారతావనిలో అయ్యప్ప సమాజంలో రానున్న తరాలకు మనిద్వీపాలుగా విరాజిల్లనున్నాయి.

జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం ఆయన సృష్టే..

30సంవత్సరాల క్రితం దివంగత బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి ఆయన కుమారుడు అనేక అయ్యప్ప ఆలయాల రూపశిల్పి బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మల మదిలో మెదిలిన మహాసంకల్పమే ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రజల విరాళాలతో రెండు కోట్ల రూపాయల నిధులతో అనాడు తీర్చిదిద్దిన 28సంవత్సరాల క్రితం కేరళ రాష్ట్రంలోని పందల రాజవంశీయుల చేత ఆలయంలో

విగ్రహా ప్రతిష్ట చేయించిన ఘనత డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి, ఆయన కుమారుడు వెంకటేష్ శర్మలకే దక్కుతుంది. ఈ ఆలయంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేటలోని అతిపెద్ద అయ్యప్ప స్వామి ఆలయం, నిజామాబాద్, కామారెడ్డి పట్టణాలతో పాటు వీణవంక మండలం నర్సింగాపూర్, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయాలు నిర్మింపజేసి ఐదు మాసాల క్రితం చిట్ట చివరి ఆలయంలో అయ్యప్ప స్వామి విగ్రహాప్రతిష్ట చంద్రమౌళి గురుస్వామి చేతులమీదుగా నిర్వహించడం గమనార్హం. 230 ఆలయాలలో విగ్రహా ప్రతిష్టలతో పాటు రెండు సంవత్సరాల క్రితం జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో మహాకుంభాభిషేక కార్యక్రమాన్ని పీఠాధిపతుల చేతుల మీదుగా చంద్రమౌళి గురుస్వామి, వెంకటేష్ గురుస్వాములు దగ్గర ఉండి 15రోజుల పాటు వైభవంగా నిర్వహించిన జ్ఞాపకాలను జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర మండలాల గ్రామాల ప్రజలు నేటికి నెమరువేసుకుంటున్నారు. బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి స్వర్గస్తులైనారన్న వార్త వెలువడడంతో మంగళవారం ఉదయం జమ్మికుంట పట్టణం నుండి సుమారు 200మందికి పైగా గురుస్వాములు అయ్యప్ప భక్తులు చివరి చూపు కోసం హైద్రాబాద్‌కు తరలివెళ్లారు. నర్సంపేట, నిజామాబాద్, కామారెడ్డి, కాల్వశ్రీరాంపూర్, నర్సింగాపూర్ గ్రామాల నుండి వందలాది మంది గురుస్వాములు తరలివెళ్లారు. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామిలతో పాటు వందమందికిపైగా గురుస్వాములు హైద్రాబాద్‌కు చేరుకుని చివరిసారిగా చంద్రమౌళి గురుస్వామి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చంద్రమౌళి గురుస్వామి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చంద్రమౌళి గురుస్వామి మరణవార్త తెలుసుకున్న అనేక మంది ప్రముఖులు, అధ్యాత్మిక గురువులు, అయ్యప్ప ఆలయాల కమిటీ చైర్మన్‌లు, వేలాది మంది గురుస్వాములు చివరి సారిగా ఆయన రూపాన్ని దర్శించుకుని నివాళులు అర్పించారు.



మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

-- ఏసిపి వాసంశెట్టి మాధవి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఏసిపి వాసంశెట్టి మాధవి సూచించారు. హుజురాబాద్ పట్టణంలో మంగళవారం పోలీసులు భారీ తనిఖీలు నిర్వహించారు. యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఏసిపి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు పట్టణంలోని వివిధ హోటళ్లు, పాన్ షాప్‌లు, కూల్ డ్రింక్ షాపులలో డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృతంగా సోదాలు చేపట్టాయి. మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టడమే ధ్యేయంగా సాగిన ఈ తనిఖీలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి. ఈ సందర్భంగా ఏసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ.. మత్తు పదార్థాల మహమ్మారి క్షణికానందాన్ని ఇస్తుందేమో కానీ, వాటిని వాడిన ప్రతి ఒక్కరి జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని హెచ్చరించారు. నేటి యువత తెలియకనో, సరదాకో వీటికి బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును చేతులారా పాడు చేసుకుంటున్నారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. సమాజానికి హాని కలిగించే ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని, చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల రవాణా, వినియోగంలో పట్టుబడితే ఎన్‌డిపిఎస్ చట్టం కింద కఠిన జైలు శిక్ష, భారీ జరిమానా ఉంటుందని అన్నారు. డ్రగ్స్ వల్ల మానసిక స్థితి దెబ్బతినడమే కాకుండా, గుండె, కాలేయం, మెదడు వంటి కీలక అవయవాలు పూర్తిగా పాడవుతాయని, మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ విస్తృత తనిఖీ కార్యక్రమాల్లో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్‌తో పాటు పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మూడు కిలోమీటర్ల రోడ్డు కోసం మూడు మండలాల ప్రజల దశాబ్దాల నిరీక్షణ

హామీలకే పరిమితమైన మన్నెగూడెం-తక్కలపల్లి రోడ్డు!

మూడు మండలాల ప్రజల కష్టాలు ఎవరికి పట్టవా?

భీమారం, ప్రభాతవార్త :

"త్వరలో రోడ్డు వేయిస్తాం", "బడ్జెట్‌లో చేర్చాం", "నిధులు మంజూరు అవుతాయి" !! గత పదిహేనేళ్లుగా ప్రజలు వింటున్న మాటలు ఇవే. కానీ మన్నెగూడెం తక్కలపల్లి మధ్య కేవలం మూడు కిలోమీటర్ల తారు రోడ్డు మాత్రం ఇప్పటికీ కలగానే మిగిలిపోయింది. ప్రజాప్రతినిధుల హామీలు, అధికారుల మాటలు తప్ప నేలపై మాత్రం ఒక్క అడుగు పని కూడా జరగకపోవడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది

.మొదటి వానకే రోడ్డు అధ్వాన్నం

ఈ ఏడాది తొలకరి చిన్న వర్షానికే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఇప్పటికే గుంతలమయంగా ఉన్న మార్గం మరింత ప్రమాదకరంగా మారింది. బురద, నీటి నిల్వలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండగా, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించడంలో ఇబ్బందులు పడుతున్నారు.

బడ్జెట్‌లో పెట్టామన్న మాటలే మిగిలాయి

కొద్ది నెలల క్రితం మన్నెగూడెం ఒడ్డెర కాలనీలో అంగన్వాడీ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ రోడ్డు పనిని ప్రస్తుత బడ్జెట్‌లో చేర్చినట్లు ప్రకటించారు. దీంతో ప్రజల్లో ఆశలు చిగురించాయి. కానీ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఆర్థిక సంవత్సరం కూడా ముందుకు సాగుతోంది. అయినప్పటికీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎలాంటి నిధుల విడుదల, పరిపాలనా అనుమతులు, టెండర్లు లేదా పనుల ప్రారంభం జరగలేదు. దీంతో "బడ్జెట్‌లో పెట్టాం" అనే ప్రకటన కూడా మరో హామీగానే మిగిలిపోయిందని ప్రజలు అంటున్నారు.

గత ఎమ్మెల్యే హామీలు... పదేళ్లు గడిచినా ఫలితం లేదు

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే గ్రామానికి వచ్చిన ప్రతిసారి



రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. వినతిపత్రాలు అందజేశారు. అధికారులు పరిశీలించారు. కానీ పదేళ్లు గడిచినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ప్రభుత్వం మారింది. ఎమ్మెల్యే మారారు. కానీ ప్రజల సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది.

రెండున్నరేళ్లయినా నెరవేరని ప్రస్తుత ఎమ్మెల్యే హామీ

ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో "గెలిచిన వెంటనే సాధ్యమైనంత త్వరగా రోడ్డు వేయిస్తాను" అని హామీ ఇచ్చారు. గెలిచి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. గ్రామానికి వచ్చిన ప్రతిసారి "త్వరలో పనులు ప్రారంభమవుతాయి" అని చెప్పడం తప్ప, క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూడు మండలాల ప్రజలకు జీవనాడి

ఈ రహదారి కేవలం ఒక గ్రామాన్ని మరో గ్రామంతో కలిపే మార్గం కాదు. భీమారం, కథలాపూర్, కోరుట్ల మండలాల ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన మార్గం. రోడ్డు పూర్తయితే వందలాది మంది విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు ప్రయోజనం పొందుతారు. ప్రయాణ దూరం తగ్గి సమయం, ఇంధనం ఆదా అవుతుంది.ప్రస్తుతం వర్షాకాలంలో బురద, గుంతలతో రహదారి దయనీయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర వైద్య సేవలు పొందాల్సిన పరిస్థితుల్లో కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి మన్నెగూడెం-తక్కలపల్లి రహదారి నిర్మాణానికి స్పష్టమైన గడువు ప్రకటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారి ఆక్రమణలను తొలగించి, తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

ఇన్నోవా చోరీ కేసు లో నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని గణేష్ నగర్ లో జరిగిన టొయోటా ఇన్నోవా కార్ చోరీ కేసులో వన్ టౌన్ పోలీసులు 6 గురు నింధితులను అదుపులోకి తీసుకున్నారు. ఇన్స్పెక్టర్ రామచందర్ రావు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.యేరువా జోజి రెడ్డి , కల్లేపల్లి జానీ ఇద్దరు గత 20 సంవత్సరాలుగా స్నేహితులు. వీరిద్దరూ కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు. జోజిరెడ్డి 2019లో టయోటా ఇన్నోవా కార్ ను కొనుగోలు చేసి ఆ కారును తన స్నేహితుడైన కల్లేపల్లి జానీ కి వాడుకోమని



గిఫ్ట్ గా ఇచ్చాడు. ఇటీవల జోజిరెడ్డి కి, కల్లేపల్లి జానీకి వచ్చిన భూవివాదాల కారణంగా ఇద్దరికీ గొడవలు జరిగాయి. ఈ క్రమంలో జోజి రెడ్డి అతని కారు ను తిరిగి ఇవ్వమని జానీ ని ఎన్నిసార్లు అడిగినా అతను ఇవ్వక పోయేసరికి పథకం పన్నాడు. ఎలాగైనా ఇన్నోవా కారు తిరిగి తీసుకోనీ దాన్ని విజయవాడలో అమ్మితే జానీ కి తెలియదని తన వద్ద ఉన్న రెండో తాళం చెవితో నీర్ల శివకృష్ణను సంప్రదించగ అతను తన స్నేహితులు అయిన చెప్యాల రవికుమార్ ,ఆకుల రాజకుమార్, కాస సత్య రాజ్, రాపాక రాకేష్ లు పథకం వేశారు. కారును అందులోని 42000/ రూ, రెండు చెక్స్ , చెక్ బుక్, బ్యాంకు పాస్ బుక్, ఒక మొబైల్ ఫోన్ లను ఈ నెల 17 న గణేష్ నగర్లో పార్క్ చేసి ఉన్న కారును దొంగలించి వరంగల్, హైదరాబాద్ లో తిరిగి కరీంనగర్ చేరుకున్నారు.తిరిగి మంగళవారం అందరూ కలిసి కరీంనగర్ నుండి విజయవాడకు వెలుతుండగా కరీంనగర్ బైపాస్ లో ఆటోనగర్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. నిందితుల వద్ద నుండి ఒక ఇన్నోవా కారు, 42000 నగదు, ఒక శాంసంగ్ గెలాక్సీ మొబైల్ ఫోన్,రెండు బ్యాంకు చెక్కులు, ఒక చెక్ బుక్ , కేడీసీసీ బ్యాంక్ పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులను కోర్టు లో హాజరుపరచనున్నట్లు ఇన్స్పెక్టర్ రామచందర్ రావు తెలిపారు.

హుజురాబాద్‌లో ఘనంగా విత్తన మేళా ప్రారంభం

-- సన్న రకాలకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండల వ్యాప్తంగా ఈనెల 23 నుంచి 30 వరకు నిర్వహించే విత్తన మేళా కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పిలుపునిచ్చారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపు రైతు వేదికలో ఆమె ఈ మేళాను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్న 7 రకాల వరి సన్న రకం వంగడాలను సాగు చేయడం ద్వారా క్వింటాల్‌కు రూ. 500 చొప్పున ప్రభుత్వం అందించే బోనస్‌ను రైతులు పొందవచ్చని తెలిపారు. రైతులందరూ రసాయన వ్యవసాయాన్ని వీడి, ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ చత్రూ నాయక్ మాట్లాడుతూ.... రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో దళారుల చేతిలో మోసపోకుండా, ఖచ్చితంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి రసీదులు (బిల్లులు) పొందాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సలహాల మేరకు సాంప్రదాయ ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ.. నానో యూరియా, నానో డీఏపీల వైపు మొగ్గు చూపాలని, తద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. అనంతరం హుజురాబాద్ ఏడీఏ సునీత మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో భూసారాన్ని రక్షించుకోవడం ఎంతో కీలకమని, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన నేలను అందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ విత్తన మేళాలో రైతులకు అవసరమైన 7 రకాల సన్నరకం వరి విత్తనాలతో పాటు, వివిధ రకాల పప్పు ధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను ప్రత్యేక స్టాళ్ల ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి, మండల వ్యవసాయ అధికారి (ఏవో) భూమి రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు), విత్తన డీలర్లు, మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వితంతువుల పట్ల వివక్ష తగదు. సర్పంచ్.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ వల్భాపూర్ గ్రామములో ప్రపంచ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బాలవికాస



సంస్థ ఆధ్వర్యములో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ అందే శ్రీమతి తో పాటు జమ్మికుంట బాల వికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచనలు మాట్లాడుతూ ,అనారోగ్యము , రోడ్డు ప్రమాదాల కారణంగా భర్తలను కోల్పోయిన మహిళలు సామాజిక శిక్షలు అనుభవించాలని ప్రశ్నించారు.పుట్టుకతో వచ్చిన హక్కులను ,సాంప్రదాయాలపేరుతో మహిళలనుంచి దూరంచేయడం తగదన్నారు. వితంతుల పట్ల వివక్ష చూపడం నేరమని,పుట్టింటివారైన ,అత్తింటివారైన తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో బాల వికాస కో ఆర్డినేటర్ కె. సుమలత, ఎ.స్వాతి,ఆసియా తో పాటు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

విద్యార్థులకు పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-- ఎంఈఓ విడపు శ్రీనివాస్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హుజూరాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ) విడపు శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, వంట సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వంట చేసే సమయంలో పాటించాల్సిన



జాగ్రత్తలను, ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలను వివరించారు. స్మార్ట్‌లలోని ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా పవర్ పాయింట్ ప్రదర్శనను చూపిస్తూ.. కూరగాయలను శుభ్రంగా కడగడం, కోయడం, నిల్వ ఉంచే పద్ధతులను ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రతి భోజన నిర్వాహకురాలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, వంటగది పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో దేవారం మేరీ శోభారాణి, కొంపెల్లి సంజీవ్, ఎనగంటి అనురాధ, తిరుపతి, శ్రీ భవాని, తిరుపతమ్మ లతో పాటు మండలంలోని 48 పాఠశాలలకు చెందిన మధ్యాహ్న భోజన నిర్వాహకులు, వంట సహాయకులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో వితంతువుల దినోత్సవం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం జరిగింది. విధి వంచన వల్ల భర్తను కోల్పోయిన మహిళలను సమాజంలో చిన్న చూపు చూడరాదని, వారి గౌరవాన్ని తగ్గించరాదని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు, హుజూరాబాద్ సింగిల్ విండో బ్యాంక్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజేశ్వర్ రావు, కార్యదర్శి సంపత్, సభ్యులు భిక్షపతి, తునికి లక్ష్మి, మీరపల్లి వెంకట్రావు, విజయ్ కుమార్, నజీమా, హుజూరాబాద్ ఏరియా కో ఆర్డినేటర్స్ ఎండి. ఖాజాబీ, రజిత, కళ్యాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

దళిత రైతుపై దాడి -

అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్

పోగుల సమ్మెకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం:దళిత సంఘాలు

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద దళిత రైతు పోగుల సమ్మయ్యకు న్యాయం చేయాలని, ఆయనపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 990, 997లలో ఉన్న రెండున్నర ఎకరాల భూమిని తక్కువ ధరకు విక్రయించాలని కొందరు రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఒత్తిడి తెస్తున్నారని బాధితుడు పోగుల సమ్మయ్య ఆరోపించారు. ఈ క్రమంలో గూడూరు గ్రామానికి చెందిన సుమారు 126 మంది ముదిరాజ్ కులస్తులు ఆయన పొలంలోకి అక్రమంగా ప్రవేశించి హద్దురాళ్లను తొలగించి,



నారుమడిని ధ్వంసం చేశారని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ కనెక్షన్‌ను తొలగించి సిమెంట్ పిల్లర్లు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకెశ్వరపు రామచంద్రరావు, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నేతలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకునిఅంబేద్కర్ విగ్రహానికి వనదీపత్రం అందించి నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ సురేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడిన నేతలు, నిరుపేద దళితుడైన పోగుల సమ్మయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షి ంచాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నద్దునూరి ప్రసాద్, పుల్ల కొమురయ్య, పుల్ల రామస్వామి, పుల్ల శోభన్ బాబు, పుల్ల శ్రీకాంత్, పోగుల సాంబయ్య, గుంపుల అశోక్, శనిగరపు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపట్ల దృష్టి సారించాలి....

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. రూరల్ సీఐ.

వీణవంక, ప్రభాత వార్త:

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,క్రీడల పట్ల ఆసక్తిని కనపరచాలని జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్ అన్నారు. మంగళ వారం వీణవంక మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యములో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ,ఇందులో పోలీస్,ప్రెస్ ఒక బృందం,గ్రామ యువజన బృందం మరొక టీం లు పాల్గొనగా, విజేతగా విన్నర్ టీంగా పోలీస్ ప్రెస్ ,రన్నర్ టీమ్ గా గ్రామ యువజన సభ్యులు రాణించారు.విన్నర్ ,రన్నర్ టీమ్ లకు ట్రోఫీలను సి ఐ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమీలు సమానమేనని అన్నారు.నేటి యువత సెల్ ఫోన్లు,ఆన్లైన్ ఆటలకు ,మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్య,ఉపాధి పై దృష్టి సారించాలని సూచించారు.ఎవ్వరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తే మాకు సమాచారమందించాలని కోరారు.

